


మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 11 | సంచిక 58 | కర్నూలు | ఆదివారం ఏప్రిల్ 05 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

**చకచకా పనులు సాగి తీరాల్సిందే**
**అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం**
**అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే**
**నిర్మాణ పనులపై సమీక్షలో సిఎం చంద్రబాబు**

అమరావతి,ఏప్రిల్4(శ్రీచక్ర) : రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ



ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టా÷-గ్గ÷ట్‌లు నిర్దేశిరచుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని..



ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు.

# పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం

**షెడ్యూల్ ప్రకారం వంటకాలు**
**పెనమలూరు స్కూల్‌ను తనిఖీ చేసిన మంత్రి కొల్లు**



మచిలీపట్నం,ఏప్రిల్4 (శ్రీచక్ర) :మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు చాలా సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆకుకూరలు, పప్పు కూరలు ఏ రోజు ఏమి వడ్డించాలో ఓ షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు భోజనంతో పాటు ఒక గుడ్డు కూడా విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతో భోజనం పెట్టి విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకున్నారని విమర్శించారు. పెనమలూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి టీచర్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో లావు బియ్యంతో భోజనం వడ్డించేవారని, ప్రస్తుతం సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నారని మంత్రికి విద్యార్థులు చెప్పారు. ఆ తర్వాత విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా భోజనాలు పెడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్యూర్గి÷డ్ మంచినీరు కూడా అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని కుట్రలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీతో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గతంతో పోలిస్తే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య 100 శాతం పెరిగిందని చెప్పారు.

# 28 జిల్లాలతో కొత్తగా ఏపి మ్యాప్ విడుదల

**అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తింపు**



అమరావతి,ఏప్రిల్4 (శ్రీచక్ర) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయించకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు. దీంతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వాహణ శాఖ ఈ మ్యాప్‌ను విడుదల చేయడం వెనుక ప్రధాన చినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో జిల్లాల వారీగా సహాయక చర్యలు చేపట్టడానికి స్పష్టమైన భౌగోళిక సమాచారం ఉండటమే. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సరిహద్దుల విషయంలో ఉన్న సందిగ్ధతను ఈ మ్యాప్ తొలగించనుంది.

# స్వర్ణాంధ్ర 2047 విజయోత్సవ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బివి,






ఎమ్మిగనూరు, ఏప్రిల్, 4 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర ఏ2047 ? బడ్జెట్ 2026-27 అవుట్‌రీచ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేయడానికి రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను సమకూర్చేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందని, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ మరిన్ని ప్రాజెక్టులను తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర లక్ష్య సాధనలో ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి (పిడి),మూడు మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్, టీడీపీ మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగినిపై అత్యాచారం ఘటన

**తోణ చర్యలకు ఆదేశించిన మహిళా కమిషన్**



అమరావతి,ఏప్రిల్4(శ్రీచక్ర) : పల్నాడు జిల్లా మాచర్లలో ప్రభుత్వ ఉద్యోగినిపై అత్యాచారం ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ అమానుష ఘటనపై ఏపీ మహిళా కమిషన్ సీరియస్ అయ్యింది. నిందితుడిని తక్షణమే అరెస్ట్ట చేయాలని, బాధిత మహిళను ఆదుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు బాధితురాలిని కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఫోన్‌లో పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా కమిషన్, ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిందితుడిని తక్షణమే అరెస్ట్ట చేయాలని పోలీసు అధికారులను మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆదేశించారు. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళల భద్రతపై రాజీ పడే ప్రసక్తే లేదని కామాంధులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆడవారి జోలికొస్తే ఎంతటి వారైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు. మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చైర్‌పర్సన్ వ్యాఖ్యానించారు. బాధితురాలికి అన్ని విధాలా సహాయం అందించాలని సూచించారు. ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్‌లో బాధిత మహిళ చికిత్స పొందుతున్నారు. కాగా, ఏప్రిల్ 2న సాయంత్రం 4గంటల ప్రాంతంలో పల్నాడు జిల్లా మాచర్లలో నివాసం ఉంటున్న ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఇంటికి వెళ్లాడు నిందితుడు. మంచి నీళ్ల నెపంతో తలుపు తప్పి అనంతరం బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించాడు.

# సంపాదకీయం

## ఎగుమతులకు యుద్ధం సెగ

పశ్చిమాసియా యుద్ధ బీభత్సం అంతర్జాతీయ సరఫరా గొలుసులను చిన్నాభిన్నం చేసి చమురు, గ్యాస్ ఇతర కీలక అవసరాలు ఎవరికీ అందకుండా ఎంత కల్లోలం సృష్టిస్తోందో తెలిసిందే. భారతదేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతి కావలసినవి కాకుండా ఆటంకాలు ఏర్పడి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి అమెరికా, యుఎఇ, సౌదీ అరేబియా, తదితర దేశాలకు ఎగుమతులు స్తంభించిపోతున్నాయి. దీంతో ఎగుమతిదారులకు ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. ఇతర దేశాలతో ముడిపడి ఉన్న మార్కెట్ వ్యవస్థ తలకిందులవుతోంది. తెలంగాణ నుంచి ఇతర దేశాలకు సంబంధించి మొత్తం పది ప్రధాన ఎగుమతి గమ్యస్థానాలలో అయిదు ప్రస్తుతం గందరగోళానికి గురవుతున్నాయి. అమెరికా, సౌదీ అరేబియా, కువైట్, బంగ్లాదేశ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకు ఇప్పుడు తెలంగాణ నుంచి కీలకమైన పరికరాలు ఎగుమతికాక స్తంభించిపోతున్నాయి ఎగుమతి మార్కెట్లలో 50% ఈ విదేశీ మార్కెట్లపై నిమగ్నమై ఉంటున్నాయి. అత్యధికంగా ఎగుమతి జరిగే ప్రధాన దేశాల్లో అమెరికా 23.64 శాతం, యుఎఇ 11.74 శాతం, సౌదీ అరేబియా 6.74 శాతం వరకు ఎగుమతి వాణిజ్యంలో పాలుపంచుకుంటున్నాయి. ఇంకా చైనా 3.69 శాతం, ఫ్రాన్స్ 3.38 శాతం, బ్రిటన్ 2.72 శాతం, టర్కీ 2.32 శాతం, జెక్ రిపబ్లిక్ 1.95 శాతం, బంగ్లాదేశ్ 1.83 శాతం, కువైట్ 1.75 శాతం వరకు తెలంగాణతో వాణిజ్యం సాగిస్తున్నాయి. ఇప్పుడు ఈ దేశాలన్నీ యుద్ధ సంక్షోభంతో వాణిజ్య ఒప్పందాల్లో అనిశ్చితిని ఎదుర్కొంటున్నాయి. ఇంతవరకు ప్రతికూలతలు ఉన్నప్పటికీ, తెలంగాణ ఎగుమతుల పనితీరు పటిష్టంగానే సాగింది. 2023 24లో రూ. 1,16,182 కోట్ల విలువైన సరకుల ఎగుమతులు జరగ్గా, 202425లో రూ. 1,61,843 కోట్ల విలువైన ఎగుమతులు జరిగి 39.3 శాతం ఆధిక్యాన్ని చూపించాయి. ఎయిర్ క్రాఫ్ట్, స్పేస్‌క్రాఫ్ట్ విడిభాగాలు, ఫార్మాక్యూటికల్ ఉత్పత్తులు, ఆర్గానిక్ కెమికల్స్, ఎలక్ట్రిక్, ఇంజినీరింగ్ పరికరాలు తదితర ఎగుమతులు విరివిగా జరిగాయి. మరిన్ని కనుగొనండి ఎడిటోరియల్ విశ్లేషణ ఎయిర్ పోర్ట్ సేవలు పిల్లల పుస్తకాలు దీంతోపాటు వ్యవసాయ ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు చెప్పుకోదగిన విధంగా ఎగుమతులు అవుతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి 500 రిజిస్టర్డ్ ఎగుమతిదారులు తెలంగాణలో ఉన్నారు. అయినప్పటికీ ప్రస్తుత సంక్షోభంతో గల్ఫ్‌దేశాలకు, ఇతర దేశాలకు ఎగుమతులు తగ్గుముఖం పడుతున్నాయి. వాణిజ్య ఒప్పందాలు ఇంకా ఖరారు కాకపోవడమే ప్రధాన కారణంగా అగ్రికల్చరల్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రాడెక్ట్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎపిఇడిఎ) వెల్లడించడం గమనార్హం. నీతి ఆయోగ్ ఎక్స్‌పోర్టు సన్నాహక సూచిక 2024 ప్రకారం ఎగుమతుల్లో అన్ని రాష్ట్రాల కన్నా మొత్తం మీద తెలంగాణ ఎనిమిదో స్థానం వహించింది. లాజిస్టిక్స్ అండ్ సేఫ్టీ 2024 రిపోర్టు ప్రకారం తెలంగాణ ఎచీవర్స్ కేటగిరీలో ఉంది. అయితే రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడంతో తీవ్ర అస్థిరతకు దారితీస్తోందని ఎగుమతిదారులు చెబుతున్నారు. తలకు మించిన భారంతో యూరప్ మీదుగా గల్ఫ్‌దేశాలకు నౌకల ద్వారా రవాణా చేస్తుండడం తమకు కష్టం అవుతోందని కొందరు చెబుతున్నారు. పశ్చిమాసియాలో సాధారణ పరిస్థితి ఏర్పడితేనే కానీ తమకు వెసులుబాటు లభించదని అంటున్నారు. ఇతర ఎగుమతిదారులు విమాన రవాణా ఛార్జీలు భరించలేక పోవడంతో ఇప్పుడు తమకు ఎగుమతి ఆర్డర్లు ఎక్కువగానే వస్తున్నాయని పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు నిర్బంధం ఉండడంతో ఇతర విభాగాలపై కూడా ఈ ప్రభావం కనిపిస్తోంది. దుబాయ్, సౌదీ అరేబియా, కువైట్ దేశాలకు ఎగ్ పౌడర్, ఫ్రోజెన్ ఎగ్ లిక్విడ్ ఎగుమతి చేయడానికి ఇదివరకటిలా నౌకలు లభించడం లేదని దాంతో రవాణా ఛార్జీల భారం పెరిగిపోతోందని కొందరు ఎగుమతిదారులు ఆందోళన వెలిబుచ్చారు. హైదరాబాద్ కేంద్రంగా చాక్లెట్‌లు రవాణా చేసేవారు తమకు గతం కన్నా ఆర్డర్లు తగ్గాయని చెప్పారు. మరిన్ని కనుగొనండి వార్తల సబ్‌స్క్రిప్షన్ ఆధ్యాత్మిక కంటెంట్ స్థానిక పర్యాటక ప్యాకేజీలు ఇక పెట్రోలు నుంచి వెలువడే ఉప ఉత్పత్తులతో రసాయనాలు, ఎరువులు తయారు చేసే సంస్థలు తగిన ఉత్పత్తి చేయలేక మూతపడుతున్నాయి. ఫార్మాక్యూటికల్, సెమీకండక్టర్లు, డిటెర్జంట్, రంగులు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తుల తయారీకి కూడా ఆటంకం ఏర్పడుతోంది. దేశంలోని ఎరువుల ఉత్పత్తి గత నెల రోజుల్లో నాలుగో వంతు పడిపోయింది. ఇంధనం కొరతతో సూరత్ లోని వస్త్రాల తయారీ యూనిట్లు వారానికి ఐదు రోజులే పనిచేస్తున్నాయి. గుజరాత్ లోని సిరామిక్ హబ్‌గా ఉన్న మోర్బీలో మూడింట ఐదు వంతుల మంది కార్మికులు తమ పనులు సాగక ఇళ్లకు తిరిగి వచ్చేస్తున్నారు. సిరామిక్ బట్టీలను మండించడానికి ఉపయోగించే ప్రొపేన్ కొరతగా ఉండడమే దీనికి కారణంగా దీనికి కారణం. ఎల్‌పిజి గ్యాస్ లేక పెద్దపెద్ద రెస్టారెంట్లు, హోటళ్లు మూతపడుతుండడం ప్రతిచోటా చూస్తున్నదే. గ్యాస్ సిలిండర్లకు వాస్తవానికి కొరత లేదని, అనవసరంగా ఆందోళనతో బారులు తీరి నిరీక్షించనక్కర లేదని ప్రభుత్వం ఎంత గట్టిగా ధరకు మూడింతలు ఎక్కువ చేసి విక్రయించడం పరిపాటి అవుతోంది. యుద్ధం మరికొన్ని వారాలు కొనసాగితే పరిస్థితి ఇంకా దారుణంగా మారుతుంది. అప్పుడు రేషనింగ్ విపత్కర పరిస్థితులు ఎదురైతే ప్రపంచ దేశాలు ఒకరికి మరొకరు సహకరించుకోవడం, నిల్వలు అధికంగా ఉన్నవారు తోటి వారికి పంపిణీ చేయడం వంటి సమష్టి కార్యాచరణ పాటించక తప్పదు.

# రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు

**బడ్జెట్ అవుట్‌రీచ్ 2026-27 కార్యక్రమం విజయవంతం**
**బడ్జెట్‌పై ప్రజల్లో అవగాహన పెంపే లక్ష్యం**
**టెక్నాలజీతో బడ్జెట్ ప్రక్రియ సరళీకరణ**
**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు కృషి**
**జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**






నంద్యాల, ఏప్రిల్ 04 (శ్రీచక్ర): రాయలసీమ జిల్లాల్లో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి కోసం సుమారు రు. 40 వేల కోట్లను ఖర్చు చేయనున్నట్లు, ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో శృంఖలాబద్ధమైన అభివృద్ధికి దారితీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారుతుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ (ఖఉఖీ) హాలులో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షతన బడ్జెట్ అవుట్‌రీచ్ 2026?27 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని, దానికి సుమారు రు.40 వేల కోట్లను ఖర్చు చేయనున్నామని తెలిపారు. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో శృంఖలాబద్ధమైన అభివృద్ధికి దారితీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారుతుందని ఆయన పేర్కొన్నారు. బడ్జెట్‌పై ప్రజలకు అవగాహన కల్పించడం "బడ్జెట్ అవుట్‌రీచ్ 2026?27" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. బడ్జెట్ రూపకల్పన అనేది అన్ని శాఖల సమన్వయంతో జరిగే ప్రక్రియ అని పేర్కొంటూ, ప్రతిపాదనల దశలోనే స్పష్టమైన ప్రణాళికలను సమర్పించడం అత్యంత ముఖ్యమని సూచించారు. గతంలో బడ్జెట్ ప్రక్రియ క్లిష్టంగా ఉండేదని, ప్రస్తుతం సాంకేతికత సహాయంతో సరళీకరణ జరిగి, తక్కువ సమయంలోనే వివరాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. "బడ్జెట్ ఇన్ బ్రీఫ్", "గైడ్ టు బడ్జెట్" వంటి పుస్తకాల ద్వారా ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక సవాళ్లు ఎదురైనా, ఆర్థిక క్రమశిక్షణ, ఆదాయ వనరుల పెంపు ద్వారా పరిస్థితి మెరుగుపడుతోందన్నారు. ముఖ్యంగా కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్స్ వంటి శాఖల ద్వారా ఆదాయం పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సేవారంగ అభివృద్ధి, ప్రైవేట్ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా మల్టిప్లయర్ ఎఫెక్ట్ సృష్టించి రాష్ట్ర ఆర్థిక వృద్ధిని 11% నుంచి 15% వరకు పెంచడం లక్ష్యమని వెల్లడించారు. జిల్లా స్థాయిలో కూడా బడ్జెట్ సంస్కరణలు అమలు చేసి ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని అధికారులకు సూచించారు. బడ్జెట్‌లో పారదర్శకత పెంపు ద్వారా ప్రజలు ప్రభుత్వ పనితీరును సమీక్షించే స్థాయి ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారిందని... రాష్ట్ర రాబడిలో దాదాపు 99 శాతం వరకు జీతభత్యాలు, పెన్షన్లకే ఖర్చవుతున్న పరిస్థితి నెలకొందని మంత్రి తెలిపారు. ఫిబ్రవరి నెల వరకు ఈ వ్యయం సుమారు 88 శాతంగా ఉండగా, మార్చి నెల లెక్కలు కలిపితే అది 99 శాతానికి చేరినట్లు తెలిపారు. గతంలో 2019-20 మరియు 2020-21 ఆర్థిక సంవత్సరాల్లో ఈ వ్యయం వరుసగా 100 శాతం, 110 శాతానికి పెరిగినట్లు పేర్కొన్నారు. ఒకప్పుడు 21 శాతంగా ఉన్న హెచ్ఆర్ ఖర్చులు ఇప్పుడు భారీగా పెరిగిపోవడం ఆర్థిక వ్యవస్థపై భారంగా మారిందన్నారు. జీతాలు, పెన్షన్లతో పాటు ఆసుపత్రులు, పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం వంటి కీలక రంగాలకు నిధులు కేటాయించాల్సిన పరిస్థితి ఉండటంతో ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందన్నారు. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్ర పరిస్థితి మరింత దిగువన ఉండగా, పొరుగు తెలంగాణ రాష్ట్రంలో ఈ వ్యయం కేవలం 47 శాతంగా ఉందని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన సుమారు రూ.30 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో భాగంగా గత మార్చి 31న రూ.6,000 కోట్లు, ఈ ఏడాది మార్చిలో రూ.7,000 కోట్లు విడుదల చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ప్రాధాన్యతల్లో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లకు మొదటి స్థానం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇకపై ముందుగా పెన్షన్లు చెల్లించి, ఆ తర్వాతే జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. మున్సిపల్ పాలనలో కీలక సంస్కరణలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో మున్సిపాలిటీ నిధుల విడుదల ఆర్థిక శాఖ ద్వారా జరిగేదని, దీనివల్ల ఆలస్యం చోటుచేసుకునేదని తెలిపారు. ప్రస్తుతం ఆ బాధ్యతలను నేరుగా మున్సిపల్ శాఖకు అప్పగించి, కమిషనర్లు మరియు చైర్మన్లకు పూర్తి అధికారాలు కల్పించినట్లు వెల్లడించారు. ఈ సంస్కరణను గత ఏడాది ఏప్రిల్ 1 నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ల వద్ద ఉండే డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (ఆఓఈ) నిధులు గత ఐదేళ్లలో పూర్తిగా వినియోగించబడటంతో ప్రస్తుతం బ్యాలెన్స్ సున్నాగా మారినట్లు తెలిపారు. ఇకపై ఈ నిధులను జిల్లాల్లోనే ఉంచి, కలెక్టర్లకు గ్రీన్ ఛానల్ ద్వారా స్వతంత్రంగా వినియోగించే అధికారం ఇవ్వాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 93 పథకాలలో రాష్ట్రం చురుకుగా భాగస్వామ్యం అవుతూ, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో 14 పథకాలను అమలు చేస్తోంది. గతంలో నిలిచిపోయిన సుమారు 85 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి, వాటి కోసం రూ.18,000 కోట్లను వినియోగించినట్లు తెలిపారు. కేంద్ర నిధులను సమర్థవంతంగా పొందేందుకు అన్ని శాఖలతో సమన్వయం కొనసాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు నీటిపారుదల రంగానికి అధిక నిధులు కేటాయించగా, సుమారు 10,000 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి రూ.3,000 కోట్లను కేటాయించారు. పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (ఖఖఖ) మోడల్ ద్వారా సేవలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్ర ఆదాయం సుమారు రూ.2,34,000 కోట్లు కాగా, అప్పులతో కలిపి మొత్తం బడ్జెట్ రూ.3,32,000 కోట్లుగా ఉంది. రోజువారీ ఖర్చులకు సంబంధించిన రెవెన్యూ వ్యయం సుమారు రూ.2,56,000 కోట్లు కాగా, దీర్ఘకాల ప్రయోజనాల కోసం క్యాపిటల్ వ్యయం పెంపుపై దృష్టి సారించారు. ఈ ఏడాది రూ.50,000 కోట్ల మూలధన వ్యయం చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న రూ.24,819 కోట్ల బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసినట్లు వెల్లడించారు. అదనంగా రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు కనీసం రూ.2,000 కోట్ల మేర కొత్త వనరులు సృష్టించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించింది. 'ఎన్టీఆర్ భరోసా'కు రూ.33,000 కోట్లు, 'దీపం' పథకానికి రూ.2,000 కోట్లు, 'తల్లికి వందనం'కు సుమారు రూ.10,000 కోట్లు, 'అన్నదాత సుఖీభవ'కు రూ.6,600 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నిధుల కేటాయింపులో ఆలస్యాన్ని తగ్గించేందుకు ఆన్‌లైన్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలకు నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయడంతో కలెక్టర్లకు స్పష్టత పెరుగుతుందని అన్నారు. పారదర్శకతను పెంచుతూ బలమైన వ్యవస్థలను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. ×రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, గతంతో పోలిస్తే ఈసారి బడ్జెట్ కేటాయింపులు ఎంతో ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో సుమారు రూ.3.32 లక్షల కోట్ల కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి సమర్పించిన ఈ బడ్జెట్‌లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు రాష్ట్ర ప్రగతికి ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు. నియోజకవర్గాల వారీగా కూడా నిధులు కేటాయించడం ఈ బడ్జెట్ ప్రత్యేకతగా నిలిచిందని చెప్పారు. దాదాపు 40 నుండి 45 శాఖలకు సమగ్రంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయని వివరించారు. ముఖ్యంగా రాజధాని అమరావతి అభివృద్ధికి ఈ బడ్జెట్ కీలకంగా మారనుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ, "సూపర్ సిక్స్" పథకాల ద్వారా పేదలు, రైతులు మరియు సామాన్య ప్రజలకు గణనీయమైన లాభాలు చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అధికారులందరూ ప్రభుత్వానికి సహకరించి, బడ్జెట్ ప్రయోజనాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రభుత్వం పారదర్శక విధానాలతో ముందుకు సాగుతోందని, జిల్లా మరియు మండల స్థాయిల్లో ప్రజలకు బడ్జెట్ అంశాలపై అవగాహన కల్పించడం అవసరమని సూచించారు. అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మంత్రి ఆకాంక్షించారు

# పసుపులేటి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ప్రారంభం..,

**వైద్య శిబిరంలో మాట్లాడుతున్న పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి కిషోర్..,**






కోట : ఏప్రిల్ 4 (శ్రీ చక్ర): పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్,ఎమ్ వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలునుప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ తండ్రి స్వర్గీయ పసుపులేటి మనోహర్ 16 వ వర్ధంతి ని పురస్కరించుకొని శనివారం ప్రగతి విద్యాసంస్థల ప్రాంగణంలో మెగా ఉచిత వైద్య శిబిరం,రక్త దాన శిబిరం మరియు నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి శ్రీనాథ కవి సార్వభౌముని 13 వ వారసుడు కవి కావూరి శ్రీనివాస శర్మ గారు హాజరయ్యారు. ముందుగా స్వర్గీయ పసుపులేటి మనోహర్ గారి చిత్ర పటానికి ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ ఆయన తనయుడు నిహాల్ మనోహర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు, వాసన్ ఐ కేర్ మరియు రమేష్ ఐ కేర్ వారు నిరుపేద వృద్ధులకు,పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు అదేవిధంగా మెడిప్లస్ బ్లడ్ బ్యాంక్ గూడూరు వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది వైద్య సేవలు పొందారు10 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ మాట్లాడుతూ తన తండ్రి గారు చనిపోయినప్పటినుంచి పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రగతి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు,నిరుపేద మహిళలకు కాన్పు సమయం లో నగదు సహాయం , నిరుపేదలకు నిత్యావసర సరకుల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో కూడా తన తండ్రి గారి పేరు చిరస్థాయిగా నిలిచిపోయేవిధంగా మరెన్నో కార్యక్రమాలు చేయబోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వక్తలు పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు భవిష్యత్తులో కోటలో ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని అదేవిధంగా పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను కోట ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు అదేవిధంగా ఎంవీ రావు ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కూడా కొనియాడారు. అనంతరం అతిథులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నివసించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వైద్య సేవలకు విచ్చేసిన అందరికీ అంబలి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ అధ్యక్షుడు లీలమోహన్ కృష్ణ, బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ నారాయణ రావు , మెడికవర్ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ ప్రతినిధులు , ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# అక్రమ బోట్లు చొరబాటు జరగకుండా బోట్ పెట్రోలింగ్





తిరుపతి,ఏప్రిల్ 04(శ్రీచక్ర): తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్ వెంకటేశ్వర్ వివిధ శాఖ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగినది. ఈ టెలి కాన్ఫరెన్స్ ద్వారా మెరైన్ పోలీస్ శాఖ, మత్స్యశాఖ, రెవిన్యూ శాఖ అధికారులు పాల్గొనడం జరిగినది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తమిళనాడు బోట్స్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సముద్ర జలాల్లోకి అక్రమ చొరబాటు విషయమై చర్చించి శాఖ అధికారులకి తగు చర్యల నిమిత్తం ఈ క్రింది ఆదేశాలు జారీ చేయడం జరిగినది. తమిళనాడు, పాండిచ్చేరి కడలూరు బోట్లు ఆంధ్ర ప్రదేశ్ సముద్ర జలాల లోకి అక్రమ చొరబాటు జరగకుండా పెట్రోలింగ్ బోట్ ఏర్పాటు చేయమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. పెట్రోలింగ్ విధులు నిర్వహించుటకు సంబంధిత శాఖ అధికారుల నుండి సిబ్బందిని కేటాయింపు చేసి అక్రమ బోట్లలను చొరబర కుండా అరికట్టవలసినదిగా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసరించి మత్స్యశాఖ వారు డిడి ఫిషరీస్, తిరుపతి వారు పెట్రోలింగ్ బోట్ ని బోట్ నెం.ఐ ఎన్ డి -ఏపీ -ఎన్ ఎం -ఎం ఎం -793 కృష్ణపట్నం పోర్ట్, ముత్తుకూరు వద్ద సిద్ధం చేయుట జరిగినది. తెలిపిన పెట్రోలింగ్ బోటు శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు పెట్రోలింగ్ సిబ్బంది అయిన మత్స్యశాఖ విలేజ్ అసిస్టెంట్; మెరైన్ పోలీస్ ాఎ శ్రీహరికోట మరియు ఇద్దరు కానిస్టేబుల్స్ ఈ బోట్ నందు పెట్రోలింగ్ డ్యూటీ కి కృష్ణపట్నం పోర్ట్ నుండి బయలుదేరి వైటికుప్పం, వాకాడు మండలం వరకు సముద్రం లో బోట్ పెట్రోలింగ్ డ్యూటీ చేయడమైనది.

# భూగర్భజలాల పెంపుదలకు 100 రోజుల ప్రత్యేక డ్రైవ్

## శాస్త్రీయ మ్యాపింగ్‌తో నీటి వనరుల గుర్తింపు
## సాగునీటి సంఘాల ద్వారా నీటి నిర్వహణ బలోపేతం
## వేసవి పరిస్థితుల దృష్ట్యా నీటి సంరక్షణ చర్యలు
## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, ఏప్రిల్ 04 (శ్రీచక్ర): జిల్లాలో భూగర్భజలాల స్థాయిని పెంపొందించేందుకు క్షేత్రస్థాయి పరిశీలన, శాస్త్రీయ మ్యాపింగ్, వర్షపు నీటి నిల్వ, కృత్రిమ రీఛార్జ్ చర్యలు మరియు ప్రజల భాగస్వామ్యంతో కూడిన సమగ్ర ప్రణాళికలను అమలు చేయడం అత్యవసరమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో భూగర్భజలాల పెంపుదలపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో "జలధార" కార్యక్రమం మరియు "నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత" అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు 100 రోజుల ప్రత్యేక డ్రైవ్‌గా కార్యక్రమాన్ని అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హైడ్రోజియోలాజికల్ మ్యాపింగ్ ద్వారా భూగర్భ జలాశయాల స్థితిని అంచనా వేసి, సర్వే నంబర్ల వారీగా నీటి వనరులు, వాగులు, వంకలను ఖచ్చితంగా గుర్తించాలన్నారు. పనుల పురోగతిని ప్రతిరోజూ, ప్రతి వారం ఫోటోలతో సహా నివేదించాలన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేసి ఉత్తర్వులు జారీ చేయాలని వాటర్ రిసోర్సెస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 261 సాగునీటి సంఘాలు ఉన్నాయని, వాటి ద్వారా నీటి వినియోగం, నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. డోన్ నియోజకవర్గం పూర్తిగా వర్షాధారిత ప్రాంతం కావడంతో, భూగర్భజలాల స్థాయి పెంపుకు సాంకేతికంగా అనుకూలమైన పనులు చేపట్టాలని చెప్పారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కాలువల చివరి ప్రాంతం (టెయిల్ ఎండ్) కావడంతో, ఉపాధి హామీ పథకం ద్వారా కాలువల పూడికతీత పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భూగర్భజలాల పెంపుదల కోసం చెక్ డ్యామ్‌లు, చెక్ వాల్స్, పర్కోలేషన్ ట్యాంకులు, ఫార్మ్ పాండ్స్, డగౌట్ పాండ్స్, కాంటూర్ ట్రెంచెస్, రాక్ ఫిల్ డ్యామ్స్ వంటి పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని తెలిపారు. ఈ పనులకు నాబార్డ్, ఏపిడబ్ల్యూడీ వంటి సంస్థల ద్వారా ఆర్థిక సహకారం పొందే అవకాశముందని పేర్కొన్నారు. సాంకేతికత వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ంఖచిఖీఓా యాప్ ద్వారా గ్రామ నీటి భద్రతా ప్రణాళికలు, బడ్జెట్లు సిద్ధం చేయాలని సూచించారు. పనులన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి, 'బిఫోర్' మరియు 'ఆఫ్టర్' ఫోటోలతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. వాటర్ రిసోర్సెస్, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఫారెస్ట్, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, మండల స్థాయిలో సాంకేతిక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి మండలానికి బాధ్యతాయుత అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ బలోపేతం చేయాలని చెప్పారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ, పశువులకు నీరు మరియు పచ్చగడ్డి లభ్యత, నీటి కుంటల అభివృద్ధి వంటి అంశాలపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 16 నుండి 20 తేదీల మధ్య పనులకు సంబంధించిన అన్ని అనుమతులను పూర్తిచేసి, అనంతరం ఏప్రిల్ 21 నుండి జూలై 9 వరకు చేపట్టిన పనులన్నీ పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ, జల్ శక్తి అభియాన్, ఉపాధి హామీ పథకం వంటి పథకాల నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అన్ని శాఖల సమిష్టి కృషితో భూగర్భజలాల పెంపుదల సాధ్యమవుతుందని, దీని ద్వారా రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టర్ తెలిపారు.

## వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు వేగవంతం
## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, ఏప్రిల్ 4 (శ్రీచక్ర ): నగరంలో వీధి కుక్కల నివారణకు చర్యలు వేగవంతం చేయాలని, తాత్కాలిక డాగ్ షెల్టర్ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గార్గేయపురం డంప్‌యార్డును సందర్శించారు. బయో మైనింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, స్వచ్ఛ సర్వేక్షన్ మార్గదర్శకాల అమలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. డిఈఈ పవన్ కళ్యాణ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యువరాజు, స్వరాష్ట్ర ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ నాయుడును టీటీడీ ఛైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించాలి-వైఎస్సార్ సీపీ నాయకులు డిమాండ్



మంత్రాలయం , ఏప్రిల్ 4,(శ్రీచక్ర) : బీఆర్ నాయుడును టీటీడీ ఛైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించాలని వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర ,మాజీ ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ , డిమాండ్ చేశారు. శనివారం టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు /వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు /పత్తికొండ అసెంబ్లీ పరిశీలకులు వై. సీతారామిరెడ్డి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు లు వై. ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ,మొక్కులు తీర్చుకున్ని నారికేళాలు సమర్పించి బీఆర్ నాయుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడాలని బీఆర్ నాయుడును ఛైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , అల్లిగంప్ప ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి నాయకులు మల్లికార్జున, జనార్ధన్ రెడ్డి, శంకర్ స్వామి, వీరారెడ్డి, వెంకట్ రెడ్డి, వీరేష్ తదితరులు ఉన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోండి

**గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లు గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలను ముందుగానే పరిష్కరించాలి**

**జిల్లా ఇంచార్జి మంత్రి / రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**




నంద్యాల, ఏప్రిల్ 04 (శ్రీచక్ర): జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన బడ్జెట్ అవుట్‌రీచ్ 2026? 27 కార్యక్రమం అనంతరం, వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఆర్డబ్ల్యూఎస్ మరియు పబ్లిక్ హెల్త్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న బోర్‌వెల్స్‌కు తప్పనిసరిగా జియో-మ్యాపింగ్ చేయాలని, అలాగే మరమ్మతు చేయగలిగేవి, చేయలేనివి ఎంత మేర ఉన్నాయో వివరాలు సేకరించాలని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ జూనియర్ ఇంజనీర్లు నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమాచార మాధ్యమాల్లో వెలువడే త్రాగునీటి సమస్యలపై వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్‌కు నివేదికలు అందజేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరాలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అలాగే అవసరాన్ని బట్టి డీఎంఎఫ్ నిధులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్‌ను సూచించారు.

## బిఆర్ నాయుడును టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించాలి-వైఎస్సీపీ నాయకుల డిమాండ్





కల్లూరు, ఏప్రిల్ 4 (శ్రీచక్ర): వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కల్లూరు అర్బన్ పరిధిలోని కృష్ణానగర్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు వ్యవహార శైలికి వ్యతిరేకంగా శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బి.ఆర్. నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన వ్యవహార శైలి వల్ల టీటీడీ పవిత్రత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని 101 టెంకాయలు కొట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థించారు. అలాగే, బి.ఆర్.నాయుడును టీటీడీ ఛైర్మన్ పదవి నుండి వెంటనే తొలగించి, తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని వైఎస్ఆర్సిపినాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర పాలక సంస్థ మాజీ మేయర్ బి.వై రామయ్య,పాణ్యంనియోజకవర్గంఅబ్జర్వర్‌గుండంసూర్యప్రకాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, కల్లూరు మండల నాయకులు,మహిళ నాయకులు,ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుశమీంద్ర తీర్థుల ఆరాధన

**-సుశమీంద్ర తీర్థుల బృందావనానికి టీటీడీ పట్టువస్త్రాలు సమర్పణ**




మంత్రాలయం , ఏప్రిల్ 4, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో పూర్వపు పీఠాధిపతులు సుశమీంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుశమీంద్ర తీర్థుల బృందావనానికి మహా పంచామృతాభిషేకంతో పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం సుశమీంద్ర తీర్థుల చిత్రపటాన్ని స్వర్ణ రథంపై ఉంచి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు పూజలు చేసి మంగళహారతి ఇచ్చి , అశేష భక్తుల మధ్య , భాజా భజంత్రీల మధ్య మఠం ప్రాకారంలో ఊరేగించారు. అంతకుముందు రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు సంస్థాన పూజల్లో భాగంగా మూల రామదేవతలకు పీఠాధిపతులు దీప దూప నైవేద్యాలను సమర్పించే మంగళహారతి ఇచ్చారు. టీటీడీ పట్టువస్త్రాల సమర్పణ : సుశమీంద్ర తీర్థుల ఆరాధన సందర్భంగా శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా టీటీడీ అధికారులు రామకృష్ణ , ఆలయ అర్చకులు మంత్రాలయం చేరుకున్నారు. వారికి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అధికారులు మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపీ నరసింహా మూర్తి, ధార్మిక సిబ్బంది వ్యాస రాజాచార్, కుర్డి జయతీర్థాచార్ పండితులు శ్రీమఠం ముఖ ద్వారం దగ్గర నుంచి మేళతాళాలతో స్వాగతం పలికారు. అక్కడ నుంచి శ్రీవారి పట్టు వస్త్రాలను స్వర్ణ పల్లకిలో ఊరేగిస్తూ శ్రీమఠం చేరుకోగా పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు గౌరవ మర్యాదలతో ఆహ్వానించి పట్టువస్త్రాలను స్వీకరించారు. అనంతరం పట్టువస్త్రాలను శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం ముందు ఉంచి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం టీటీడీ ఆలయ అధికారులు రామకృష్ణ ,ఆలయ అర్చకులను పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు శేషవస్త్రం, ఫల మంత్రాక్షితలు, జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు.



## మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**కుటుంబంలో చదువుకున్న మరో విద్యార్థికి ఆర్టీసీలో ఏదో ఒక ఉద్యోగం కల్పించాలి, - ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ డిమాండ్,**



కౌతాళం, ఏప్రిల్,4 (శ్రీ చక్ర):-కోసిగి మండల కేంద్రంలోని ప్రమాదవశాత్తు నిన్నటి రోజున ఆర్టీసీ బస్సు కిందపడి విద్యార్థి మృతి చెందిన ఘటన అత్యంత దురదృష్టకరమని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం మరియు ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే ఆదుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం మరణించిన విద్యార్థి కంపాటి నరసింహులు ఇంటిని సందర్శించి వారి తల్లి,తండ్రి,వెంకటలక్ష్మి, శ్రీనివాసులు, అన్నయ్యలు రాజు,వీరేంద్ర, కుటుంబాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకత్వ బృందం పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్, మహిళా కన్వీనర్ అఖిల,మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి కంపాటి నరసింహులు అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబం పూర్తిగా దయనీయ స్థితిలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని,వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉ ందన్నారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి తక్షణ సహాయం క్రింద 10 లక్షల రూపాయలను ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.బాధిత కుటుంబంలో చదువుకుంటున్న మరొక విద్యార్థికి భవిష్యత్తు కోసం భరోసా కల్పిస్తూ,ఆర్టీసీలో ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యాసంస్థల వద్ద మరియు టర్నింగ్ క్రాసుల వద్ద మార్గాన్ని నిర్దేశిస్తూ చూపే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.అలాగే రద్దీ ప్రాంతాలలో బస్సుల వేగాన్ని నియంత్రించి,తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోకపోతే,విద్యార్థి లోకాన్ని ఏకం చేసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండలనాయకులుఆకాష్,శివ,చరణ్,హరీష్,రాకేష్,తరుణ్, మల్లిఖార్జున,వినోద్,అఖిల్ వర్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన.. టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘువేంద్ర రెడ్డి



మంత్రాలయం,ఏప్రిల్4,(శ్రీచక్ర) : కర్ణాటక రాష్ట్రం సింధనూరు లో సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ,టీడీపీ వ్యవస్థాపకులుస్వర్గీయనందమూరి తారకరామారావు కంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యఐటీ శాఖమంత్రినారాలోకేష్ ,కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ హెచ్.డి. కుమారస్వామి , కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రిసంజయ్ సేథ్ ని మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకు ముందు, విద్య ఐటీ శాఖ నారా లోకేష్ బొక్కే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గ సమస్యలు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు... ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను ఆహ్వానించిన పల్లెమల్లు.వెంకట కృష్ణారెడ్డి



కోట: ఏప్రిల్ 4 (శ్రీ చక్ర): మండలంలోని గూడలి గ్రామంలో వెలసియున్న శ్రీ కామాక్షి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు ఈనెల 5వ తేదీ ఆదివారం నుండి 15వ తేదీ వరకు జరుగు శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలకు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను టిడిపి నాయకులు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి శనివారం గూడూరులో ఎమ్మెల్యే నివాసంలో ఆహ్వాన పత్రిక అందించి ప్రత్యేక ఆహ్వానం పలికారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు అతిథిగా రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తప్పనిసరిగా బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అవుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి పెంచల వరప్రసాద్,ఆలయ ప్రధాన అర్చకులు కార్తీక్ స్వామి,మధు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## ప్రభువు సజీవుడని పునరుత్థానుడనే సత్యాన్ని సమాజానికి చాటిచెప్పడమే రన్ ఫర్ జీసస్...,



కోట -ఏప్రిల్ 4 (శ్రీ చక్ర):యేసు ప్రభువు సజీవుడని పునరుత్థానుడనే సత్యాన్ని సమాజానికి చాటిచెప్పడమే రన్ ఫర్ జీసస్ అని టిడిపి నేత షేక్ జలీల్ అహ్మద్ అన్నారు.కోటలో శనివారం నిర్వహించిన అన్ని క్రైస్తవ సంఘాల ఐక్యత ర్యాలీ రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో కోట మండల టీడీపీ నేత షేక్ జలీల్ అహ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ అనేది గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సందర్భంగా,యేసుక్రీస్తు సిలువ మరణం,పునరుద్ధాన సందేశాన్ని సమాజానికి చాటిచెప్పే అతిపెద్ద క్రైస్తవ పరివర్తన, ఐక్యత ర్యాలీ అని అన్నారు.క్రైస్తవ సంఘాలన్ని సమైక్యంగా కలిసి యేసు క్రీస్తుకు శిలువ వేయడం క్రీస్తు పునరుత్థానం వంటి అంశాల ప్రాధాన్యతను తెలియజేప్పేందుకు ప్రతి యేటా నిర్వహించే 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్న క్రైస్తవ పెద్దల ఐక్యతను కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమలశెట్టి కోటేశ్వరరావు,నౌషాద్ క్రైస్తవ పాస్టర్లు తదితరులున్నారు.

## పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవంతముగా రన్ ఫర్ జీసస్




మార్కాపురం ఏప్రిల్ 4 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. స్థానిక తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చి నుండి పూల సుబ్బయ్య కాలనీ హెర్మోన్ ప్రార్ధన మందిరం వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమమును చేపట్టడం జరిగిందని అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ నందిగం ఫ్రాంక్లిన్ ఎఫ్రాయిమ్ గారు తెలియజేయడం జరిగింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమమును జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ నందిగం ఫ్రాంక్లిన్ ఎఫ్రాయిమ్ గారు మరియు జిల్లా సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ పులుకూరి ఆంద్రూస్ గారు రన్ ఫర్ జీసస్ కార్యక్రమమును జెండా ఊపి ప్రారంభించి రోడ్డు మార్గములో సువార్త పాటలు పాడుచు, మార్కాపురం లోని దోర్నాల సెంటర్ నందు, కోర్టు సెంటర్, ఏపీఎస్ ఆర్టీసీ దగ్గర ఉన్న అంబేద్కర్ సెంటర్, జార్జ్ ఫార్మసీ కాలేజ్ సెంటర్, పూల సుబ్బయ్య కాలనీ సెంటర్ నందు అసోసియేషన్ లోని దేవుని దాసుల ద్వారా యేసుక్రీస్తు యొక్క జననం, సిలువ త్యాగం, మరణము, పునరుద్ధానము ద్వారా సర్వ మానవాళి పాపములకు విమోచన మరియు యేసుక్రీస్తును విశ్వసించుట ద్వారా నిత్యజీవము కలుగుతుందని సువార్త ప్రకటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ కె జాన్ అబ్రహాము గారు, జాయింట్ సెక్రటరీ రావినూతల సుధాకర్ గారు, జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ రెవరెండ్ ఓత్నీయేలు మోజస్ గారు, దోర్నాల మండల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్ గారు, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్ గారు మరియు మార్కాపురం జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ లోని దేవుని దాసులు, క్రైస్తవ సంఘాల నుంచి అధిక సంఖ్యలో విశ్వాసులు, యవనస్తులు పాల్గొనడం జరిగింది.

## సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని. విన్నపించిన ఎమ్మెల్యే ఆదిమూలం



వరదయ్యపాలెం ఏప్రిల్ 4(శ్రీ చక్ర) సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంఅధికారులు ప్రోటోకాల్ పాటించాలి బాధ్యతగారైతులకు పరిహారం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ చూపాలిజెడ్పీ సమావేశంలో నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే పట్టుసత్యవేడు నియోజకవర్గ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి, సంక్షేమ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధికారులను కోరారు.శనివారం చిత్తూరులో జరిగిన జడ్పీ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోరుతూ వివిధ శాఖల అధికారులను ఎమ్మెల్యే కోరారు.నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలను పాటించడంలో కొందరు అధికారులు అలసత్వం వహిస్తున్నారని జెడ్పీ సీఈఓ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనులు సాగేలా చూడాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.అలాగే, పూర్తయిన పనుల ప్రారంభోత్సవాల్లో ప్రోటోకాల్ పాటించేలా ఆదేశాలు ఇవ్వాలని పీఆర్ ఎస్ఈకి ఎమ్మెల్యే సూచించారు.కేవీబీ పురం మండలంలో రాయల చెరువు తెగిపోవడంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించే విషయంలో ఆలస్యం జరుగుతోందని జాయింట్ డైరెక్టర్ (అగ్రికల్చర్) కు ఎమ్మెల్యే వివరించారు. ఈ అంశంపై అసెంబ్లీలో కూడా చర్చించామని, బాధితులకు త్వరగా న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇరిగేషన్ పనుల కేటాయింపులో పారదర్శకత ఉండాలని, టెండర్ల ప్రక్రియ ద్వారానే పనులు చేపట్టాలని ఎస్ఈ, ఈఈలకు ఆదిమూలం సూచించారు.నాగలాపురం మండలంలోని 9 గ్రామాలకు పైపులైన్ పనులు పూర్తయినందున, తక్షణమే తాగునీటి సరఫరా పనులను ప్రారంభించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కోరారు.వరదయ్యపాళెం, సత్యవేడు మండలాల్లో పూర్తయిన సబ్‌స్టేషన్లను ప్రారంభించి, తగినంత మంది షిఫ్ట్ ఆపరేటర్లను నియమించాలని ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించారు.నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని డీఈఓను కోరారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని ఎమ్మెల్యే ఆదిమూలం అభిప్రాయపడ్డారు.

## మహనీయుల విగ్రహాల రక్షణకు నిరంతరం నిఘా!...

### గ్రామాల్లో కమిటీలు ద్వారా భద్రత మరింత కట్టుదిట్టం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలనిచూచనలు యువత బాధ్యతగా వ్యవహరించాలి.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్.



కాజులూరు, ఎప్రిల్ 4( శ్రీచక్ర) కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి దేవరాజ్ పాటిల్ మనీష్ ఆదేశాలు మేరకు గొల్లపాలెం పోలీసులు కాజులూరు మండల పరిధిలో మహనీయుల విగ్రహాలకు గట్టి భద్రతా చర్యలుచేపట్టే కార్యక్రమంలో నిమగ్నమై య్యారు.కాకినాడ రూరల్ ఇన్‌స్పెక్టర్ డి ఎస్ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో గొల్లపాలెం ఎస్ ఐ మోహన్ కుమార్, ఆయన సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో శనివారం పర్యటించారు . ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలను ఈసంధర్భంగా పోలీసులు సందర్శించారు. ఆయా చోట్ల విగ్రహ కమిటీ సభ్యులతో సమావేశమై, విగ్రహాల రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్త లపై అధికారికంగా నోటీసుల ద్వారా పలు సూచనలు ఎస్సై మోహన్ కుమార్ చేశారు. ముఖ్యంగా విగ్రహాల వద్ద నిరంతర నిఘా ఉంచేందుకు తప్పని సరిగా సిసి కెమెరా లను ఏర్పాటు చేయాలని, అవి పని చేసే స్థితిలో ఉండేలా చూడాలని సూచించారు.రాత్రి సమయాల్లో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా విగ్రహాల పరిసరాల్లో మెరుగైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు.మహనీయుల విగ్రహాల పట్ల గౌరవాన్ని చాటుతూ, ఆ పరిసరా లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచు కోవాలని కమిటీ సభ్యులకు తెలిపారు. విగ్రహాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు సంచరించ కుండా స్థానిక యువత తోపాటు కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.మహనీయుల విగ్రహాలకు ఎటువంటి నష్టం కలగకుండా చూడటం మనందరి బాధ్యత అని, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా విగ్రహాలను అగౌరవ పరిచినా లేదా ధ్వంసం చేసినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈసందర్భంగా పోలీసులు హెచ్చరించారు.గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ప్రత్యేక అధికారిగా తహశీల్దార్ ఠాగూర్ బాధ్యతలు. అధికారులు, కూటమి శ్రేణులు శుభాకాంక్షలు.





కాజులూరు, ఎప్రిల్ 4 (శ్రీచక్ర) సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు, కాజులూరు మండల తహసీల్దార్ జి ఆర్ ఠాగూర్ కాజులూరు మండల పరిధిలో కోలంక,పల్లిపాలెం, బందనపూడి గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కోలంక గ్రామ పంచాయతీలో కోలంక పంచాయితీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తాహశీల్ధార్ జీ.ఆర్. ఠాగూర్ కి ఈ ప్రత్యేక అదికారి పరిపాలనలో కోలంక గ్రామ పంచాయతీ మరింత అభివృద్ధి పథంలో నడవాలి ఆకాంక్షిస్తూ కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కోలంక పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ ,గుబ్బల నాగరాజు, బొండా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు సంవత్సరాలు పాటు కాజులూరు మండలంలో గ్రామ సర్పంచులు గా పదవి బాధ్యతలు నెరవేర్చిన వారి పదవీకాలం గురువారంతో ముగియడంతో తహశీల్దార్ ఆయా గ్రామాల్లో శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. దీంతో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఠాగూర్ కి ఆయా గ్రామాల అధికారులతో పాటు కూటమి ప్రభుత్వానికి చెందిన పలువురు శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు సేవలు అభినందనీయం

### విధి నిర్వహణలో పలువ్వురు ప్రాణాలు కాపాడిన సిఐని సత్కరించిన బిజెపి నేతలు..




మార్కాపురం ఏప్రిల్ 4 ( శ్రీ చక్ర)మార్కాపురం ఇటీవల రాయవరం వద్ద .అగ్నికి..ఆహుతై .జరిగినప్రైవేట్ బస్సు ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం వివిధమే.. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అగ్నిజ్వాలలో దూసుకెళ్లి పలువురి ప్రాణాలను కాపాడిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావును స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా మాజీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు నేషనల్ ఉమెన్ సెల్ వైస్ చైర్మన్ డాక్టర్ షేక్ షబానా బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఏలూరు రామచంద్రారెడ్డి,తన బృందంతో కలిసి ఘనంగా సత్కరిస్తూ అభినందించారు. ప్రమాదం జరిగిన క్షణాలలోనే ఘటనా స్థలానికి చేరుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రయాణికుల ఆర్తనాదాలు విన్న ఆయన తనకు ఏమి జరిగినా పరవాలేదు అనుకోని భగవంతుడి వలె ప్రయాణికుల ప్రాణాలను కాపాడడంఎంతోఅభినందనీయమని షేక్ షబానా అన్నారు. లా అండ్ ఆర్డర్ ను పాటిస్తూ మానవతా దృక్పథం తో మానవసేవే మాధవ సేవగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చేసిన సేవలు మరపురానివని ఆమె గుర్తు చేశారు. ఇలాంటి ఉద్యోగి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దెల లక్ష్మీదేవి, సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు ని.వెంటనే తొలగించాలి మాజీ ఎమ్మెల్యే అన్నా




మార్కాపురం ఏప్రిల్ 4 ( శ్రీ చక్ర)మార్కాపురం.తిరుమల .పవిత్రతనుకాపాడాలని.మరియు..వివాదాస్పద.వ్యక్తిబి.ఆర్.నాయుడుని వెంటనే టీటీడీ ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ జూఖీఅఖ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.×ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.అయితే, పవిత్రమైన టీటీడీ ఛైర్మన్ పదవిలో బి.ఆర్.నాయుడు వంటి వ్యక్తులు ఉండటం వల్ల ఆలయ ప్రతిష్టకు భంగం కలిగే ప్రమాదం ఉంది.ఆయనను వెను వెంటనే ఆ పదవి నుండి తొలగించి,తిరుమల పవిత్రతను కాపాడాలని మేము డిమాండ్ చేస్తున్నాము.స్వామివారి పవిత్రత విషయంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద.ఎత్తున.కార్యకర్తలు,నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## సి.ఐ.నీ.సన్మానించిన.యం.ఆర్.హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ సభ్యులు




ప్రాణాలకు కూడా లెక్కచేయకుండా చెత్తగాత్రులను కాపాడి. వారిని ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించడంలో ఎంతో సహకారం చేసినందుకు గాను వారిసేవలకు.గుర్తింపుగా. యం.ఆర్.హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఏ.పి. రాష్ట్ర చీఫ్ కన్వీనర్ పోలేపల్లి వెంకట లక్ష్మీ నారాయణ మార్కాపురం జిల్లా చైర్మన్ డాక్టర్ యన్.వి.బి.యల్. కిరణ్ కుమార్ మార్కాపురం మండల ఎగ్జిక్యూటివ్ కమిటీ టి.అల్లూరి యాదవ్ గారు, యర్రగొండపాలెం వైస్ ప్రెసిడెంట్ కోలా శ్రీనివాస్ , మార్కాపురం జిల్లా జాయింట్ సెక్రటరి మండ్ల శివప్రసాద్ పాల్గొని సి.ఐ.గారిని సత్కరించి ప్రశంసించడం జరిగినది.

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి...జిల్లా కలెక్టర్ విజయ సునీత.





మార్కాపురం ఏప్రిల్ 4 ( శ్రీ చక్ర)మార్కాపురం వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు ఎక్కడెక్కడ తలెత్తే అవకాశం ఉంది వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సాగర్ నీటి దగ్గరలో ఉన్న గ్రామాలను నీటితో నింపాలని తెలిపారు. చెడిపోయిన డీప్ బోర్ లను మరమ్మతులు చేయాలన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా తక్షణమే స్పందించాలని అధికారులకు చెప్పారు. ఆర్డబ్ల్యూసీ సురేష్ బాబు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి అసలు చాలెంజ్ మొదలు



విజయవాడ, ఏప్రిల్ 4, అమరావతి రాజధాని అంశంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకువచ్చాయి. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడంతో ఈ రాజధానికి చట్టబద్ధత లభించిందనే భావన బలపడింది. దీంతో ఇప్పటివరకు ఉన్న అనుమానాలు, సందేహాలు చాలా వరకు తొలగిపోయాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లు అమరావతిని ఇక ఎవ్వరూ మార్చలేరనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ నిర్ణయాన్ని మార్చడం సులభం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇప్పటి నుంచి అసలు సవాలు అభివృద్ధి దిశగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం మీద భారీ బాధ్యత ఉంది. అమరావతి కోసం ఇప్పటికే వేలాది ఎకరాలు సేకరించబడ్డాయి. ఇప్పుడు ఆ భూముల్లో ప్రణాళికాబద్ధంగా నిర్మాణాలు చేపట్టాలి. ప్రభుత్వ పరంగా సచివాలయం , అసెంబ్లీ, హైకోర్టు భవనాలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలకు నివాస సముదాయాలు నిర్మించాల్సి ఉంది. ఇవి ప్రారంభమైతే పరిపాలన క్రమంగా అమరావతికి మారే అవకాశం ఉంటుంది.అయితే అభివృద్ధి పూర్తిగా ప్రభుత్వంతోనే సాధ్యం కాదు. ప్రైవేట్ రంగం కూడా కీలక పాత్ర పోషించాలి. వారికి కేటాయించిన భూముల్లో వేగంగా నిర్మాణాలు జరిగితేనే నగరానికి నిజమైన రూపం వస్తుంది. వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, పరిశ్రమలు ఏర్పడితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఈ విధంగా జనసంచారం పెరిగితే అమరావతి ఒక జీవంతో నిండిన నగరంగా మారుతుంది.ఒక నగరం ఎదగాలంటే ఫ్లోటింగ్ పాపులేషన్ ( చాలా ముఖ్యం. ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, విద్యా సౌకర్యాలు ఉన్నచోటే ప్రజలు చేరతారు. అందుకే పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, విశ్వవిద్యాలయాలు వంటి సంస్థలను ఆకర్షించడం అవసరం. ఇది ఒక్కరోజులో జరిగే పని కాదు. దీర్ఘకాలిక ప్రణాళికతో క్రమంగా ముందుకు వెళ్లాలి. పాలకుల చిత్తశుద్ధి, పట్టుదల ఈ విషయంలో చాలా కీలకం.రైతులకు ఇచ్చే రీటర్న్ ప్లాట్లు కూడా అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వారు తమ భూముల్లో నిర్మాణాలు ప్రారంభిస్తే ప్రాంతంలో చురుకుదనం పెరుగుతుంది. అలాగే అధికారులు, ఉద్యోగులు అక్కడే నివసించేలా ప్రోత్సహిస్తే నగరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. ప్రభుత్వం సరైన ప్రోత్సాహాలు, సౌకర్యాలు అందిస్తే ఈ ప్రక్రియ వేగవంతమవుతుంది.రాజకీయంగా చూస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తమ అభిప్రాయాన్ని ఇప్పటికే వెల్లడించింది. అమరావతికి వ్యతిరేకం కాదని చెబుతూ, అభివృద్ధి ఖర్చులపై సందేహాలు వ్యక్తం చేసింది. అయితే ఈ అంశంపై ప్రజలు ఇప్పటికే 2024 ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. భవిష్యత్తులో వారి అభిప్రాయం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది.ఇప్పుడు అందరి దృష్టి కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపైనే ఉంది. అమరావతిని విజయవంతంగా అభివృద్ధి చేస్తే చంద్రబాబు నాయుడు చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశం ఉంది. ఈ అవకాశం ప్రతి నాయకుడికి రాదు. అందుకే ఈ బాధ్యతను ఎలా నిర్వర్తిస్తారన్నది కీలకం. మొత్తంగా చూస్తే అమరావతి భవిష్యత్తు ఇప్పుడు కార్యాచరణపై ఆధారపడి ఉంది. సరైన దిశలో అడుగులు వేస్తే ఇది దేశంలోనే ఒక మోడల్ క్యాపిటల్‌గా నిలవొచ్చు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ఈ అభివృద్ధిని ఆసక్తిగా గమనిస్తున్నాడనే విషయం గుర్తుంచుకోవాలి.

## సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న జగన్



విజయవాడ, ఏప్రిల్ 4, ప్రస్తుతం రాజకీయంగా ఆత్మరక్షణలో పడటమే కాకుండా వరుస తప్పిదాలతో సెల్ఫ్ గోల్స్ వేసుకుంటోంది. అమరావతి రాజధాని అంశం మొదలుకొని తాజా మత మార్పిడి వ్యవహారాల వరకు ప్రతి నిర్ణయం పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు సైతం నాయకత్వ ధోరణి చూసి అయోమయానికి గురవుతున్నారు.రాజధాని అమరావతికి పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో వైసీపీ అనుసరించిన తీరు ఆ పార్టీకి తీరని నష్టం చేకూర్చింది. ఒకవైపు వికేంద్రీకరణ అంటూనే, మరోవైపు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ప్రక్రియను అడ్డుకోలేక సభ నుంచి వాకౌట్ చేయడం ద్వారా ఓటమిని అంగీకరించినట్లయింది. ఈ పరిణామం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ పార్టీ పట్ల నమ్మకాన్ని తగ్గించింది. రాజధాని విషయంలో స్పష్టమైన వైఖరి లేకపోవడం వల్ల అటు ప్రజలు, ఇటు క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి మార్చిన ఉదంతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. హిందూ ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలనే తాపత్రయంతో చేసిన ఈ పని వికటించేలా కనిపిస్తోంది. నిజానికి రాష్ట్రంలో క్రైస్తవ మతంలోకి మారిన వారిని తిరిగి హిందూత్వంలోకి తీసుకురావాలనే డిమాండ్లు ఎక్కువగా ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా, ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే ముస్లింలను మత మార్పిడి అంశంలోకి లాగడం చర్చనీయాంశమైంది.వైసీపీ ఆవిర్భావం నుండి ముస్లింలు ఆ పార్టీకి బలమైన అండగా నిలుస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు భూమన కరుణాకర్ రెడ్డి నేరుగా ఒక ముస్లిం కుటుంబాన్ని మతం మార్చి దానిని గొప్పగా ప్రచారం చేసుకోవడం ఆ వర్గంలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. మైనారిటీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ చర్య వల్ల రాబోయే రోజుల్లో ఆ ఓటు బ్యాంకు పార్టీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. సొంత పార్టీ నేతలే ఈ వ్యవహారంపై లోలోపల మదనపడుతున్నారు.పార్టీ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల క్షేత్రస్థాయిలో సమాధానం చెప్పుకోలేక వైసీపీ కార్యకర్తలు సతమతమవుతున్నారు. ఒక సమస్యను పరిష్కరించబోయి మరో కొత్త సమస్యను సృష్టించుకోవడం నాయకత్వ లోపంగా కనిపిస్తోంది. హిందూత్వ కార్డు వాడాలా లేక మైనారిటీలను కాపాడుకోవాలా అనే సందిగ్ధంలో పార్టీ కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి గందరగోళ పరిస్థితుల వల్ల పార్టీ కేడర్ మానసికంగా కుంగిపోతోంది. రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా ఆచితూచి తీసుకోవాలి. కానీ వైసీపీ మాత్రం వరుసగా వివాదాస్పద అంశాలను నెత్తిన వేసుకుంటోంది. అమరావతి విషయంలో ప్రజల నాడిని పట్టుకోలేకపోవడం, మతపరమైన అంశాల్లో అనవసర జోక్యం చేసుకోవడం వల్ల పార్టీ పునాదులు కదులుతున్నాయి. తక్షణమే దిద్దుబాటు చర్యలు

# మంత్రలయానికి మంచి రోజులు

కర్నూలు, ఏప్రిల్ 4, కర్నూలు జిల్లా మంత్రాలయానికి బైపాస్ రోడ్డుకు సంబంధించి తొలి అడుగు పడింది. కొత్త బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.59 కోట్లతో మంత్రాలయానికి బైపాస్‌ను రెండు లైన్లుగా నిర్మిస్తున్నారు. ఈ బైపాస్ అందుబాటులోకి వస్తే మంత్రాలయానికి ట్రాఫిక్ కష్టాలు తీరినట్లే. నిత్యం మంత్రాలయానికి భక్తులు తరలివస్తుంటారు.. ఈ క్రమంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రభుత్వం బైపాస్ రోడ్డు కోసం నిధులు విడుదల చేసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైవేలు, స్టేట్ హైవేలతో పాటుగా అవసరమైన చోట్ల రోడ్లను విస్తరిస్తున్నారు. అలాగే కొన్ని నగరాలకు, పట్టణాలకు బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు. రాయలసీమలో కూడా రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇటీవల మంత్రాలయం బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలైన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మంత్రాలయం బైపాస్ నిర్మాణానికి తొలి అడుగు పడింది. మంత్రాలయం బైపాస్‌కు శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు స్థానిక నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించారు. రూ.59 కోట్లతో నిర్మించే ఈ రెండు లైన్ల బైపాస్ నిర్మాణం పూర్తయితే మంత్రాలయానికి ట్రాఫిక్ చిక్కులు తొలగిపోతాయంటున్నారు.కర్నూలు జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి కొలువై ఉన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి నిత్యం దేశ, విదేశాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, సినీ, రాజకీయ, వ్యాపారంగాల నుంచి ప్రముఖులు వస్తుంటారు. వీరితో పాటుగా నిత్యం భక్తులు మంత్రాలయం వస్తుండటంతో వాహనాల రద్దీ కూడా పెరిగింది. మంత్రాలయం వచ్చే భక్తులకు తోడు స్థానికుల వాహనాలతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 167వ నంబర్ జాతీయ రహదారి మంత్రాలయం మధ్య నుంచి వెళుతుండంతో ట్రాఫిక్ రద్దీ కనిపిస్తోంది.. భక్తులు కూడా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంపై శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫోకస్ పెట్టారు.శ్రీమఠం పీఠాధిపతి, ప్రజా ప్రతినిధులు మంత్రాలయానికి బైపాస్ రోడ్డు కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. బైపాస్ రోడ్డు నిర్మిస్తే ట్రాఫిక్ సమస్యల నుంచి రిలీఫ్ దక్కుతుందని వివరించారు. ఈ మేరకు కల్లుదేవకుంట- చెట్నేపల్లి మధ్య 4 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. బైపాస్ నిర్మించేందుకు మొత్తం రూ.59 కోట్లతో నిధులు కూడా విడుదల కాగా.. బైపాస్ కోసం భూమిని సేకరించి భూమిపూజ చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ రాఘవేంద్ర రెడ్డి. మంత్రాలయం క్షేత్ర అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు.

# శ్రీకాకుళంలో కలకలం.. బాదం పాలు తాగి 80 మందికి అస్వస్థత

శ్రీకాకుళం ,జిల్లాలో తీవ్ర కలకలం రేగింది. గ్రామీణ మండలం సింగుపురంలో బాదం పాలు వికటించి సుమారు 80 మంది అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలతో బాధపడుతుండటంతో వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.వివరాల్లోకి వెళితే... సింగుపురంలో ఈ నెల 1, 2 తేదీల్లో కొండమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ జాతర సందర్భంగా ఓ వ్యక్తి వ్యాన్‌లో బాదం పాలు విక్రయించాడు. ఎండ తీవ్రంగా ఉండటంతో ఉత్సవాలకు వచ్చిన పలువురు ఈ పాలను కొనుగోలు చేసి తాగారు. అయితే, గురువారం అర్ధరాత్రి నుంచి పాలు తాగిన వారికి వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం వంటి లక్షణాలు మొదలయ్యాయి. దీంతో బాధితులను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పందించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం బాధితులంతా వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. జాతరలో నాణ్యత లేని పానీయం అమ్మడం వల్లే ఈ ఘటన జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## తిరుపతి లో వైసీపీ ఆందోళన ఉద్రిక్తతలు

తిరుపతి,టీటీడీ ఛైర్మన్ రాజీనామా చేయాలని వైసీపీ ఇంచార్జ్ భూమన అభినయ్‌డిమాండ్ చేసారు. భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం టీటీడీ ఛైర్మెన్ గా బీఆర్ నాయుడు అనర్హుడు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన బీఆర్ నాయుడు ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాలి. తిరుమల పవిత్రత గురించి ఉపన్యాసాలు ఇచ్చే చంద్రబాబు టీటీడీ ఛైర్మెన్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ జరిగిందని శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బ తీశారు. తొక్కిసలాటలో ఆరుమంది మృతి చెందిన మిాలో మార్పు రాలేదని అన్నారు. టీటీడీ ఛైర్మన్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేసారు.

# ఎట్టకేలకు తీరిన సిక్కోలు వాసుల కల

శ్రీకాకుళం ఏప్రిల్ 4, శ్రీకాకుళం జిల్లావాసుల చిరకాల కోరిక నెరవేరింది. శ్రీకాకుళం జిల్లాలోని పలాస ఇచ్ఛాపురం సెక్షన్‌లోని ఏడు రైల్వే స్టేషన్‌లను..ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోని విశాఖపట్నం డివిజన్‌కు మార్చారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ఒడిశాలోని ఖుర్దా డివిజన్‌లో ఉన్న పలాస-ఇచ్ఛాపురం సెక్షన్ తాజాగా విశాఖ డివిజన్ పరిధిలోకి మార్చేశారు. ఈ మేరకు రైల్వే బోర్డు నిర్ణయం తీసుకోగా.. దక్షిణ కోస్తా, తూర్పు కోస్తా జోన్ జనరల్ మేనేజర్లకు ఉత్తర్వులు అందాయి. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కీలక ప్రకటన చేశారు.. ఏడు రైల్వే స్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి వచ్చినట్లు తెలిపారు.శ్రీకాకుళం జిల్లాలోని పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను.. ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. 2019లో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించినప్పటి నుంచి తాను ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లానని.. ఎట్టకేలకు ఏడు రైల్వేస్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది శ్రీకాకుళం ప్రజల చిరకాల కోరికని.. మొత్తానికి నెరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు.ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు మార్చిన ఆ 7 రైల్వే స్టేషన్‌లు ఇలా ఉన్నాయి. పలాస, సుమ్మా దేవి, మందస రోడ్, బారువ, సోంపేట, జాడుపూడి, ఇచ్ఛాపురం స్టేషన్లను.. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి రావడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు శ్రీకాకుళం ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మరోవైపు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నేరడి బ్యారేజి నిర్మాణంకు అనుకూలంగా ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడం.. అందుకు అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశంపై ఈ సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో, కేంద్ర మంత్రులతో సమస్యను చర్చిస్తూ.. చివరికి పరిష్కారం సాధించుకున్నామన్నారు. నేరడి బ్యారేజి నిర్మాణంతో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా మరింత సస్యశ్యామలం అవుతుందని విశ్వసిస్తున్నానని.. ఈ విజయంలో తోడ్పాటు అందించిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోరాటానికి సరైన కార్యాచరణతో పరిష్కారం దిశగా నడిపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి శ్రీకాకుళం రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.విశాఖ రైల్వే జోన్ పరిధిలో మార్పులు చేసింది. గత కొంతకాలంగా వస్తున్న డిమాండ్లకు అనుగుణంగా నిర్ణయం వెల్లడించింది. శ్రీకాకుళం జిల్లా పలాస- ఇచ్ఛాపురం మధ్య ఏడూ రైల్వే స్టేషన్లను విశాఖ రైల్వే జోన్ లో చేర్చింది. కొత్తగా ఏర్పడిన విశాఖ డివిజన్లో సైతం కలిపింది. ఈ నిర్ణయంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఇచ్ఛాపురం నుంచి పలాస మధ్య ఉన్న 7 రైల్వే స్టేషన్లు ఇకనుంచి సౌత్ కొస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి రానున్నాయి.. మొన్ననే విశాఖ రైల్వే జోన్ తో పాటు విశాఖ డివిజన్ ఏర్పాటు చేసింది రైల్వే శాఖ. ఈస్ట్ కోస్ట్ పరిధిలో ఉన్న చాలా స్టేషనులను విశాఖ జోన్ లో చేర్చింది. కానీ పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లోనే ఉంచేసింది.మరోవైపు విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే శాశ్వత భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మరోవైపు ఓ ప్రైవేటు భవనంలో కార్యాలయానికి సంబంధించి కార్యకలాపాలు మొదలు పెట్టాలని నిర్ణయించుకుంది రైల్వే శాఖ. విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ను నాలుగు డివిజన్ల తో ఏర్పాటు చేశారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్, విశాఖ డివిజన్లుగా విభజించారు. ఎప్పటినుంచో ఉన్న వాల్తేరు డివిజన్ ను రెండుగా విభజించారు. ఒక భాగాన్ని విశాఖ డివిజన్ గా చేశారు. మరో భాగాన్ని ఒడిస్సాలోని రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ రైల్వే డివిజన్ పరిధిలోకి శ్రీకాకుళం జిల్లాలో

# డేంజర్ లో డ్యామ్

కర్నూలు, ఏప్రిల్ 4, శ్రీశైలం డ్యామ్‌ను సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (సీడీఎస్ఏ) టీమ్ పరిశీలించింది. శ్రీశైలం జలాశయం వ్యూ పాయింట్ వద్ద అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీశైలం డ్యామ్ గ్యాలరీ, క్రస్ట్ గేట్లను, ప్లంజిపూల్ పరిశీలించారు. ప్లంజ్‌పూల్‌తో ఆనకట్టకు నష్టం లేదని సీడీఎస్ఏ ఛైర్మన్ డీకే శర్మ తెలిపారు. ఎలాంటి అత్యవసరమైన చర్యలు అవసరం లేదని నిపుణుల టీమ్ తమకు తెలిపినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.శ్రీశైలం జలాశయానికి ప్లంజ్‌పూల్‌తో ఎలాంటి నష్టం లేదని సీడీఎస్ఏ (సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఛైర్మన్ డీకే శర్మ తెలిపారు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా రెండు వైపులా గోడలు నిర్మించాలని సూచించారు. చిన్నచిన్న మరమ్మతులు చేసుకుంటూ ప్లంజ్‌పూల్ పనులు చేసుకోవచ్చని సూచించారు. ఢిల్లీ నుంచి వచ్చిన డీకే శర్మ నేతృత్వంలోని సీడీఎస్ఏ టీమ్ శ్రీశైలం జలాశయాన్ని, గ్యాలరీ, క్రస్ట్‌గేట్లను పరిశీలించింది.. మార్పు, చేర్పులతో పాటుగా మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఏపీ ప్రభుత్వానికి ప్రస్తుతం జలాశయం దగ్గర జరుగుతున్న పనులపై నివేదిక అందజేస్తామన్నారు.శ్రీశైలం డ్యామ్ దగ్గర ఏడేళ్ల కాలంలో ప్లంజ్‌పూల్‌లో లోతు పెరగలేదని జల వనరులశాఖ చీఫ్ ఇంజినీరు కబీర్ బాషా తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన టీమ్ జలాశయం దగ్గర ప్రస్తుతానికి ఎలాంటి అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం డ్యామ్ దగ్గర అప్రోచ్ రోడ్డు, షార్ట్ క్రీటింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల కోసం ప్రభుత్వం మొత్తం రూ.30 కోట్లు మంజూరు చేసిందన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాలకు కీలకం.. సాగు, తాగునీరు అందించడంతో పాటుగా విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. డ్యామ్ దగ్గర గేట్లు కింద అప్రాన్ దగ్గర ప్లంజ్‌పూల్ (భారీ గొయ్యి) ఏర్పడింది.

# ఆపిల్ తిన్నవెంటనే నీళ్లు తాగుతున్నారా.. అయితే ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.



ఆపిల్ – రోజుకు ఒకటి తింటే వైద్యుడి అవసరం ఉండదని అందరికీ తెలిసిన మాట. పోషకాలను పుష్కలంగా కలిగి ఉండే ఈ ఫలం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పిల్‌లో ఫైబర్, విటమిన్ అ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే కారణంగా, శరీరానికి శక్తినిస్తాయి, జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. కానీ, చాలామంది ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగడం అనుసరిస్తుంటారు. ఈ అలవాటు నిజంగా మంచిదేనా? లేక దానికి వ్యతిరేకంగా ఆరోగ్యానికి ప్రమాదకరమా? నీరు మన శరీరానికి అత్యవసరమైనది, ఇది జీవక్రియలను సక్రమంగా నిర్వహించడానికి, పోషకాలను రవాణా చేయడానికి , శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి సహాయపడుతుంది. అయితే సాధారణంగా ఫలాలను తిన్న తర్వాత శరీరంలో జీర్ణక్రియ జరగడానికి కొంత సమయం అవసరం. అయితే కొంతమంది ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆపిల్ తిన్న వెంటనే నీరు తాగడం వల్ల కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆపిల్ తిన్న వెంటనే చల్లటి నీరు తాగితే ఏమవుతుందో తెలుసుకుందాం.. జీర్ణక్రియపై ప్రభావం ఆపిల్ తినడం ద్వారా ఉత్పన్నమయ్యే ఆమ్లాలు జీర్ణక్రియకు సహాయపడతాయి. కానీ వెంటనే నీళ్లు తాగడం వలన ఆ ఆమ్లత తగ్గిపోతుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణమవకుండా ఇబ్బందులు తలెత్తవచ్చు. ఫలితంగా ఎసిడిటి, గ్యాస్, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఆయుర్వేద అభిప్రాయం ఆయుర్వేద ప్రకారం, ఫలాలు తినిన వెంటనే నీళ్లు తాగకూడదు. ముఖ్యంగా చల్లటి నీళ్లు అయితే, జీర్ణాగ్ని మందగిస్తుంది. ఇది 'అజీర్ణం'కు దారి తీస్తుంది. దాంతోపాటు శరీరంలో 'టాక్సిన్స్' పేరుకుపోయే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు కారకమవవచ్చు. ఎప్పుడు నీళ్లు తాగాలి? ఆపిల్ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల గ్యాప్ ఇవ్వడం ఉత్తమం. ఇది శరీరానికి తేలికగా జీర్ణక్రియ జరుగేందుకు సహాయపడుతుంది. ఆ తర్వాత తాగిన నీరు శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా, ఆరోగ్యాన్ని మరింత బలంగా చేస్తుంది తప్పులు చేయకండి ఆహార అలవాట్లలో చిన్నచిన్న తప్పులు కూడా పెద్ద సమస్యలకు దారి తీస్తాయి. ఆరోగ్యానికి మేలు చేసే ఆపిల్‌ను తినటం మంచిదే కానీ, దాని తిన్న వెంటనే నీళ్లు తాగడం వంటి అలవాట్లతో దాని ప్రయోజనాలు తగ్గిపోతాయి. సబూరుగా, శాస్త్రీయంగా ఆచరించాలి. అయితే ఆపిల్ తిన్న వెంటనే నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదం ఉందా లేదా అనేది వ్యక్తిగత జీర్ణవ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. మీకు సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉంటే, ఆపిల్ తిన్న వెంటనే నీరు తాగడం మానుకోవడం మంచిది. ఒకవేళ మీకు ఎలాంటి సమస్యలు లేకపోతే, కొద్దిగా నీరు తాగడంలో ఎలాంటి అభ్యంతరం లేదు. ఏది ఏమైనప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. మీరు ఏదైనా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లయితే, వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# చికెన్ పాక్స్ / ఆటలమ్మ వచ్చినప్పుడు వేప ఆకులు ఎందుకు ఉపయోగిస్తారో తెలుసా..?

పొంగు అనేది సాధారణంగా మనం అమ్మోరు లేదా చికెన్‌పాక్స్ అని పిలిచే వ్యాధి. ఇది వేరిసెల్లా జోస్టర్ అనే వైరస్ వల్ల వస్తుంది. ఇది చాలా అంటువ్యాధి మరియు ముఖ్యంగా పిల్లలలో ఎక్కువగా కనిపిస్తుంది. పొంగు యొక్క ముఖ్య లక్షణాలు శరీరంపై చిన్న, ఎర్రటి మచ్చలు మొదలవుతాయి. ఇవి క్రమంగా నీటి బొబ్బలుగా మారుతాయి. ఈ బొబ్బలు చాలా దురద కలిగిస్తాయి. తేలికపాటి నుండి మోస్తరు జ్వరం ఉండవచ్చు. శరీరం బలహీనంగా మరియు నీరసంగా అనిపించవచ్చు. కొందరికి తలనొప్పి కూడా ఉండవచ్చు.ఆహారం తీసుకోవాలని అనిపించకపోవచ్చు. ! పొంగు (అమ్మోరు) పోసినప్పుడు వేప ఆకులు వేస్తుంటారు. దీని వెనుక చాలా సాంప్రదాయ మరియు శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. సాంప్రదాయ కారణాలు: చాలా మంది అమ్మవారు (శీతలా దేవి లేదా మరియమ్మ) వేప ఆకులను ఇష్టపడుతుందని నమ్ముతారు. అందుకే, వ్యాధి తీవ్రతను తగ్గించడానికి మరియు అమ్మవారిని శాంతింపజేయడానికి వేప ఆకులను ఉపయోగిస్తారు.వేప ఆకులు చల్లదనాన్ని కలిగిస్తాయని నమ్ముతారు. పొంగు వల్ల వచ్చే వేడిని తగ్గించడానికి ఇది సహాయపడుతుందని భావిస్తారు. వేప ఆకులకు క్రిమినాశక (జీనిబితిబవజూబితిఇ) లక్షణాలు ఉన్నాయని నమ్ముతారు. ఇది పరిసరాలను శుద్ధి చేస్తుందని మరియు వ్యాధి వ్యాప్తిని నివారిస్తుందని భావిస్తారు.కొన్ని నమ్మకాల ప్రకారం, వేప ఆకులకు దుష్ట శక్తులను మరియు ప్రతికూల శక్తులను దూరం చేసే శక్తి ఉంది. ఇది రోగిని రక్షిస్తుందని భావిస్తారు. శాస్త్రీయ కారణాలు: వేప ఆకులలో యాంటీమైక్రోబియల్ మరియు యాంటీవైరల్ లక్షణాలు ఉన్నాయి. పొంగు చికెన్‌పాక్స్ వైరస్ వల్ల వస్తుంది. వేప ఆకుల వల్ల పరిసరాల్లోని వైరస్ వ్యాప్తి కొంతవరకు తగ్గవచ్చు. చర్మపు దురదను తగ్గించడం: వేప ఆకులకు దురదను తగ్గించే గుణాలు ఉన్నాయి. పొంగు వల్ల వచ్చే దురదను తగ్గించడానికి వేప ఆకులను నీటిలో వేసి స్నానం చేయడం లేదా నేరుగా చర్మంపై ఉంచడం వల్ల ఉపశమనం లభిస్తుంది. వేప ఆకుల్లోని క్రిమినాశక లక్షణాలు చర్మంపై వచ్చే సెకండరీ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడతాయి. పొక్కులు పగిలినప్పుడు ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది.వేప ఆకులు గాలిని శుద్ధి చేస్తాయి మరియు కొంతవరకు చల్లగా ఉంచుతాయి. ఇది రోగికి సౌకర్యంగా ఉంటుంది. డీటెయిల్డ్ రిపోర్ట్" ఎలా ఉపయోగిస్తారు: రోగి పడుకునే మంచంపై వేప ఆకులను పరుస్తారు.వేప ఆకులు వేసిన నీటితో స్నానం చేస్తారు.ఇంటి గుమ్మం వద్ద వేప ఆకులను కట్టి ఉంచుతారు.గాలిలో వేలాడదీయడం: వేప కొమ్మలను గాలిలో వేలాడదీస్తారు.ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, వేప ఆకులు కొంతవరకు ఉపశమనం కలిగించినప్పటికీ, పొంగుకు సరైన వైద్య చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యం. వేప ఆకులు కేవలం ఇంటి వైద్యంగా మాత్రమే ఉపయోగపడతాయి. పొంగు సాధారణంగా కొన్ని వారాల్లో తగ్గిపోతుంది, కానీ సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మరియు వారు సూచించిన విధంగా నడుచుకోవడం చాలా ముఖ్యం.



# బాదం తింటే మంచిదే... కానీ వీటితో కలిపి తింటేనే ప్రమాదం!



బాదం పప్పులు... ఆరోగ్యానికి మారుపేరు! వీటిని ప్రతిరోజు గుప్పెడు తింటే చాలు, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్... ఇలా పోషకాల గని ఈ బాదం. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. కానీ, ఎంత ఆరోగ్యకరమైన ఆహారమైనా, కొన్నిసార్లు సరైన పద్ధతిలో తీసుకోకపోతే అది విషంగా మారుతుంది. అలాగే, బాదం పప్పులను వాటి పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు. బాదం తినేటప్పుడు కొన్ని ఆహారాలను కూడా సమయపూర్వకంగా దూరంగా పెట్టాలి. లేదంటే, మంచి అనుకున్న బాదం కూడా మన ఆరోగ్యానికి మింగుడుకాని ముద్దవుతుంది. అలాంటి ఆహారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. అధిక ప్రొటీన్ ఆహారాలు బాదంలో ఇప్పటికే పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది. బాదం తినే సమయంలో ఎగ్, మాంసం, పన్నీర్ వంటి అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారాలు ఒకేసారి తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. పెరుగుతో కలిపి తినటం పెరుగులోనూ బాదంలోనూ రెండు విభిన్న రకాల ప్రొబయాటిక్స్, పోషకాలు ఉంటాయి. వీటిని కలిపి తింటే కొంతమందికి అలర్జీ, జీర్ణ సమస్యలు, అసిడిటీ రావచ్చు. పైగా, ఇది శరీర ఉష్ణోగ్రతను అసమతుల్యం చేస్తుంది. ఉప్పు గల ఫుడ్స్ బాదం తినేటప్పుడు ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను – చిప్స్, పాకెటెడ్ ఫుడ్స్, పాప్కార్న్ – తినకూడదు. బాదం లో కూడా కొంతమేర సోడియం ఉండే అవకాశం ఉంది, ముఖ్యంగా రోస్టెడ్, సాల్టెడ్ బాదం అయితే. ఇది బీపీ సమస్యలు కలిగించవచ్చు కడుపున బాదం తినడం ఖాళీ కడుపున బాదం తినటం వల్ల కొంతమందికి గ్యాస్ట్రిక్, అసిడిటీ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. బాదం కొవ్వు పదార్థాల వల్ల కడుపులో గోరువెచ్చదనం పెరగవచ్చు. కావున కొంచెం తినిపిన తర్వాత తీసుకోవడం మంచిది. ఆమ్లత కలిగించే ఆహారాలు టమోటా, సిట్రస్ ఫలాలు (నిమ్మ, కిన్మం), పెరుగు వంటి ఆహారాలు బాదం తిన్న తర్వాత తీసుకుంటే అసిడిటీ పెరగొచ్చు. ఇది శరీరంలో జీర్ణ క్రియలపై ప్రభావం చూపుతుంది. చాక్లెట్ లేదా కాఫీ బాదం తిన్న తర్వాత మళ్లీ చాక్లెట్ లేదా అధిక కాఫీ తీసుకుంటే, ఇది నిద్రలేమి, గుండె వేగం పెరగడం వంటి సమస్యలు కలిగించవచ్చు. ఇవి రెండు కూడ ఉత్సాహ వర్ధకాలు కావడం వల్ల శరీరంపై ఒత్తిడి పెరుగుతుంది. బాదం పప్పులు ఎప్పుడు తినాలి. బాదం పప్పులను తినడానికి సరైన మార్గం ఏమిటంటే, వాటిని నానబెట్టి తినడం. రాత్రిపూట బాదం పప్పులనుని సరైన రీతిలో తీసుకోవడం చాలా ముఖ్యం. నీటిలో నానబెట్టి, ఉదయం వాటి తొక్క తీసి తినడం చాలా మంచిది. నానబెట్టిన బాదం పప్పులు జీర్ణం అవుతాయి.కొన్ని ఆహారాలతో బాదం పప్పులను కలిపి తినడం వల్ల పోషకాల శోషణ తగ్గుతుంది . బాదం పప్పులను ఉదయం ఆరోగ్యకరమైన చిరుతిండిగా తీసుకోవడం ఉత్తమం. ఉదయం ఖాళీ కడుపుతో లేదా భోజనం మధ్యలో స్నాక్ గా తినవచ్చు. బాదం నిజంగా ఒక సూపర్ ఫుడ్. కానీ దాన్ని ఏ విధంగా, ఎప్పుడూ, ఎటువంటి ఆహారాలతో పాటు తీసుకుంటున్నామనేది కూడా అత్యంత కీలకం. మీరు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే, సరైన సమయానికి, సరైన పద్ధతిలో బాదం తీసుకోండి. పై చెప్పిన ఆహారాలను ఒకేసారి మిక్స్ చేయడం వల్ల ఆరోగ్యాన్ని నష్టపోవచ్చు. చిన్న అలవాట్లు, పెద్ద సమస్యల్ని దూరం చేస్తాయి. మీకు నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు ఉంటే, వీటిని తినే ముందు మీ వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# ఈ ఆరోగ్య సమస్యలు ఉంటే పుచ్చకాయ తినొద్దు.. ఒకవేళ తిన్నారో డేంజరే!



వేసవి వచ్చిందంటే చాలు పుచ్చకాయ గుర్తుకువస్తుంది. ఎర్రగా, తియ్యగా ఉండే ఈ పుచ్చకాయను తినడం అందరికి చాలా ఇష్టం. వేసవి తాపాన్ని తగ్గించడంలో పుచ్చకాయకు మించిన పండు మరొకటి లేదు. అందుకే చాలామంది వేసవిలో పుచ్చకాయను ఇష్టంగా తింటారు. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొంతమంది పుచ్చకాయను తినకూడదు. ఎందుకంటే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి పుచ్చకాయ మేలు కంటే కీడే ఎక్కువ చేస్తుంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండాలి? కిడ్నీ సమస్యలు ఉన్నవారు కిడ్నీ సమస్యలు ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండటం ఉత్తమం. ముఖ్యంగా డయాలసిస్ చేయించుకుంటున్నవారు లేదా కిడ్నీలు సరిగా పనిచేయని వారు పుచ్చకాయ తినకూ డదు. ఎందుకంటే పుచ్చకాయలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తుల్లో కిడ్నీలు పొటాషియంను సమతుల్యం చేస్తాయి. కానీ కిడ్నీ సమస్యలు ఉన్నవారిలో అధిక పొటాషియం రక్తంలో పేరుకుపోతుంది. దీనివల్ల హైపర్‌కలేమియా అనే పరిస్థితి వస్తుంది. ఇది గుండె లయను దెబ్బతీస్తుంది , ప్రాణాంతకం కూడా కావచ్చు. కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు పుచ్చకాయ తినే ముందు వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారు: పుచ్చకాయలో సహజ చక్కెరలు ఉంటాయి. మధుమేహం ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినాలి లేదా పూర్తిగా మానుకోవాలి. పుచ్చకాయ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది. మధుమేహం నియంత్రణలో లేనివారు పుచ్చకాయ తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగి సమస్యలు వస్తాయి. ఒకవేళ తినాలనుకుంటే, చిన్న ముక్క మాత్రమే తినాలి. ఇతర ఆహారాలతో కలిపి తినడం వల్ల చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. మీ ఆహార ప్రణాళికలో పుచ్చకాయను చేర్చుకునే ముందు మీ వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమం. జీర్ణ సమస్యలు ఉన్నవారు: కొంతమందికి పుచ్చకాయ తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ప్రకోప ప్రేగు సిండ్రోమ్ ఈూఆఓంఖ సెన్సిటివిటీ ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండాలి. పుచ్చకాయలో ఫ్రక్టోజ్ అనే చక్కెర ఉంటుంది. ఇది కొంతమందికి జీర్ణం కావడం కష్టం. అలాగే పుచ్చకాయలో ఉండే కొన్ని సమ్మేళనాలు కూడా జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. మీకు తరచుగా జీర్ణ సమస్యలు ఉంటే, పుచ్చకాయను తినడం మానేసి చూడండి, మీ సమస్యలు తగ్గుముఖం పడితే, పుచ్చకాయ మీకు పడటం లేదని అర్థం చేసుకోవచ్చు. అలెర్జీలు ఉన్నవారు: "రోగ నిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తినండి!" పుచ్చకాయ అలెర్జీలు చాలా అరుదు. కానీ కొంతమందికి పుచ్చకాయ తిన్న తర్వాత అలెర్జీ లక్షణాలు కనిపించవచ్చు. చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. మీకు ఇతర పండ్లకు అలెర్జీలు ఉంటే, పుచ్చకాయ తినే ముందు జాగ్రత్తగా ఉండటం మంచిది. గుండె సమస్యలు ఉన్నవారు: గుండె సమస్యలు ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినాలి. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల రక్త పరిమాణం పెరుగుతుంది. ఇది గుండెపై ఒత్తిడిని పెంచుతుంది. ముఖ్యంగా గుండె బలహీనంగా ఉన్నవారు లేదా గుండె వైఫల్యం ఉన్నవారు పుచ్చకాయను ఎక్కువగా తినకూడదు. మీ గుండె సమస్య తీవ్రతను బట్టి పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది మీ వైద్యుడు నిర్ణయిస్తారు. ఈ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండటం లేదా మితంగా తినడం మంచిది. అయితే, ప్రతి ఒక్కరి శరీరం ఒక్కోలా ఉంటుంది. ఒకరికి సమస్య కలిగించిన ఆహారం మరొకరికి సమస్య కలిగించకపోవచ్చు. కాబట్టి, మీకు నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు ఉంటే, పుచ్చకాయ తినే ముందు మీ వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# స్పోర్ట్స్ న్యూస్

## భారత్‌తో స్నేహం కోసం.. బీసీసీఐకి లేఖ రాసిన బంగ్లా క్రికెట్ బోర్డ్ డైరెక్టర్..



షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత భారత్, బంగ్లాదేశ్ మధ్య దూరం పెరిగిన సంగతి తెలిసిందే. ఆ రాజకీయ వైరుధ్యం క్రీడలకు కూడా పాకింది. భారత్‌తో దూరం పాటించాలనే నాయకుల సూచనలతో గత టీ20 ప్రపంచకప్‌నకు కూడా బంగ్లాదేశ్ దూరమైంది. ఐపీఎల్‌లో కూడా బంగ్లా జట్టు ఆటగాళ్లకు చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ వైఖరి మారింది బీసీసీఐ సహకారం కోరుతూ బంగ్లా క్రికెట్ బోర్డ్ డైరెక్టర్ నజ్ముల్ అబేదిన్ తాజాగా ఓ లేఖ రాశారు. 'మేం బీసీసీఐకి రాసిన లేఖలో ద్వైపాక్షిక సిరీస్‌ల గురించి ప్రస్తావించాం. బంగ్లాకు సహకారం అందించే అవకాశాలను పరిశీలించమని విజ్ఞప్తి చేశాం. సెప్టెంబర్‌లో బంగ్లా పర్యటనకు టీమిండియాను పంపించాలని కోరాం. అలాగే షెడ్యూల్ ప్రకారం భారత్‌కు మా జట్టు వెళ్లాల్సి ఉంది' అని అబేదిన్ పేర్కొన్నారుబంగ్లాదేశ్‌లో ఇటీవల కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తోంది . ఈ ప్రయత్నంలో భాగంగానే ఈ నెల 6,7 తేదీలలో బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఖలీలుర్ రెహమాన్ భారతదేశంలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ద్వైపాక్షిక సంబంధాలతో పాటు క్రికెట్ సహకారంపై కూడా మాట్లాడబోతున్నట్టు సమాచారం.

## ఆర్సీబీలో ఐదో విదేశీ ప్లేయర్.. విరాట్ కోహ్లీ స్పందన ఏంటంటే..

స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చాలా రోజుల తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్-2026 కోసం భారత్‌కు వచ్చాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన సీజన్ ఆరంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును గెలిపించాడు. అయితే కోహ్లీ వ్యక్తిగత జీవితంపై ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా భారీగా ట్రోలింగ్ జరుగుతోంది. విరాట్ కోహ్లీ ఆర్సీబీ తరఫున ఐదో విదేశీ ఆటగాడు అంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారువిరాట్ కోహ్లీ ప్రస్తుతం తన భార్య అనుష్క శర్మ, పిల్లలతో కలిసి లండన్‌లో నివసిస్తున్నాడు. టీమిండియా తరఫున మ్యాచ్‌లు ఆడడానికి, ఐపీఎల్ మ్యాచ్‌ల కోసమే అతడు భారత్‌కు వస్తున్నాడు. ప్రస్తుత ఐపీఎల్ సమయంలో కూడా ఆర్సీబీ టీమ్ మేనేజ్‌మెంట్‌కు కోహ్లీ కొన్ని షరతులు పెట్టాడట. మ్యాచ్‌లకు మధ్యలో ఎక్కువ వ్యవధి ఉంటే తనను ప్రత్యేక విమానంలో లండన్‌కు పంపించాలని కోరాడట. అందుకు ఆర్సీబీ మేనేజ్‌మెంట్ కూడా ఓకే చెప్పిందట. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనపై వస్తున్న విమర్శల గురించి కోహ్లీ స్పందించాడు 'ఆర్సీబీ ఐదుగురు విదేశీ ఆటగాళ్లతో ఆడుతోందని చాలా మంది అంటున్నారు . వారు అలా ఎందుకు పిలుస్తున్నారు' అనే ప్రశ్నకు కోహ్లీ స్పందిస్తూ.. 'నాకు తెలియదు. ఆ ప్రశ్న నన్నెందుకు అడుగుతున్నావు. నేనేమీ ఓవర్సీస్ ప్లేయర్‌ను కాను. నీకు అలా కనిపిస్తున్నానా. ఈ ప్రశ్న విదేశీ ఆటగాడిని అడుగు' అని చెప్పాడు. అలాగే ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌కు తాను ఎలాంటి షరతులూ పెట్టలేదని తెలిపాడు. ఇక, గత సీజన్‌లో ఆర్సీబీ కప్ గెలిచిన సందర్భాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని అన్నాడు.



## ఐపీఎల్ 2026: కోహ్లీ రికార్డుపై కన్నేసిన రోహిత్...

ఐపీఎల్ 2026లో భాగంగా డబుల్ హెడర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తొలి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మను స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ రికార్డు ఊరిస్తోంది. ఢిల్లీ క్యాపిటల్స్‌పై రోహిత్ శర్మ ఇప్పటి వరకు 37 మ్యాచ్‌ల్లో 1057 పరుగులు సాధించాడు. అతడి కంటే ముందు విరాట్ కోహ్లీ ఉన్నాడు. ఈ ఆర్సీబీ స్టార్... ఢిల్లీ క్యాపిటల్స్ పై 30 ఇన్నింగ్స్‌ల్లో 1,130 పరుగులు సాధించాడు. కోహ్లీ కంటే రోహిత్ 73 పరుగులు వెనుకబడి ఉన్నాడు. ఇవాళ ఢిల్లీతో మ్యాచ్‌లోనే ఆ ఫీట్‌ను సాధిస్తాడా లేదా అనేది చూడాలి. ఈ సీజన్‌ను రోహిత్ శర్మ మంచి ఈజ్‌తో ప్రారంభించన సంగతి తెలిసిందే. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే రోహిత్ 38 బంతుల్లోనే 78 పరుగులు సాధించాడు.అతడి ఇన్నింగ్స్‌లో ఆరు ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి. అయితే, ఇవాళ కోహ్లీ రికార్డును రోహిత్ బ్రేక్ చేయడం అంత సులభం కాదు. ఎందుకంటే ఢిల్లీ బౌలింగ్ విభాగం చాలా బలంగా ఉంది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (బూఉ)తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆ జట్టును కేవలం 141 పరుగులకే ఢిల్లీ పరిమితం చేసింది. అయితే ఇవాళ్టి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో పోలిస్తే ముంబై ఇండియన్స్ ఫేవరెట్‌గా కనిపిస్తోంది. ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై 21-16 విజయాలతో ఢిల్లీపై ఆధిక్యంలో ఉంది. గత ఐదు మ్యాచ్‌ల్లో ఢిల్లీపై ముంబై నాలుగు విజయాలు సాధించడం విశేషం.



## నేనేమైనా ఓవర్‌సీస్ ప్లేయర్‌నా..

**నన్నెందుకు అడుగుతున్నారు: విరాట్ కోహ్లీ**



బెంగుళూరు : రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు ప్లేయర్ విరాట్ కోహ్లీపై సోషల్ మీడియా వెరైటీ రూమర్స్ నడుస్తున్నాయి. ఆర్సీబీ జట్టులో అయిదుగురు విదేశీ ప్లేయర్లు ఉన్నారని, దాంట్లో విరాట్ కోహ్లీ కూడా ఒకరని ఆన్‌లైన్‌లో ట్రోల్స్ జరుగుతున్నాయి. చాన్నాళ్ల నుంచి విరాట్ లండన్‌లోనే ఉంటున్న విషయం తెలిసిందే. దీంతో అతనిపై ఆ పుకార్లు పుట్టాయి. అయితే ఆర్సీబీ క్రికెటర్ విరాట్ కోహ్లీ దీనిపై క్లారిటీ ఇచ్చారు. తనపై వస్తున్న జోక్స్ అతను చెక్ పెట్టేశాడు. తానేమీ ఓవర్‌సీప్ ప్లేయర్ కాదన్నారు. ఆర్సీబీ హోస్ట్ దనిష్ సైత్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ విషయాన్ని చెప్పాడు. ఆర్సీబీ జట్టులో అయిదుగురు విదేశీ క్రికెటర్లు ఉన్నారని విమర్శలు వస్తున్నట్లు హోస్ట్ అడిగిన ప్రశ్నకు కోహ్లీ సమాధానం ఇచ్చాడు. ఆ ప్రశ్నకు కోహ్లీ నవ్వుతూ.. నాకు తెలియదు, నన్ను ఎందుకు అడుగుతున్నారు, విదేశీ ఆటగాళ్లను అడగండి, నేనేమీ విదేశీ ప్లేయర్‌ను కాదు, నేనేమైనా ఓవర్‌సీస్ ప్లేయర్‌నా అని కోహ్లీ ఎదురు ప్రశ్న వేశారు. 2026 ఐపీఎల్‌లో హైదరాబాద్‌తో జరిగిన ఫస్ట్ మ్యాచ్‌లో కోహ్లీ 38 బంతుల్లో 69 రన్స్ చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో అతను అయిదు సిక్సర్లు, నాలుగు ఫోర్లు కొట్టాడు. ప్రస్తుతం కోహ్లీ టాప్ ఫామ్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నాడు. కానీ, అతను జనవరిలో చివరి వన్డే ఆడిన తర్వాత నేరుగా లండన్‌కు వెళ్లిపోయాడు. అక్కడే అతను తన ఫ్యామిలీతో కలిసి ఉంటున్నాడు. ఇండియాను అతను రాలేదు. దీంతో కోహ్లీ ఓ విదేశీ ప్లేయర్ అయిపోయినట్లు సోషల్ మీడియాలో అతనిపై విమర్శలు వచ్చాయి. ఇక గత ఏడాది ఐపీఎల్ ట్రోఫీని సొంతం చేసుకున్న తర్వాత తన మనసు తేలికైందన్నారు. అయితే వంద శాతం ఫిట్‌నెస్ లేకుంటే తాను క్రికెట్ మైదానంలో అడుగుపెట్టబోనన్నాడు. 120 శాతం ఫిట్‌నెస్‌తోనే ఆడనున్నట్లు తెలిపాడు. ఎక్స్‌ట్రా రెస్ట్ తీసుకున్నానంటే, అది తనను మానసికంగా బలోపేతం చేస్తుందని అన్నారు.

## స్లో ఓవర్ రేట్.. శ్రేయాస్ అయ్యర్‌కు రెండోసారి ఫైన్



చెన్నై: ఐపీఎల్‌లో భాగంగా శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు అయిదు వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. ఆ మ్యాచ్‌లో పంజాబ్ కెప్టెన్ అద్భుతమైన హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు స్లో ఓవర్ రేట్‌కు పాల్పడింది. దీంతో పంజాబ్ కెప్టెన్ అయ్యర్‌కు జరిమానా విధించారు. 24 లక్షల ఫైన్ విధిస్తున్నట్లు ఐపీఎల్ పేర్కొన్నది. ఈ సీజన్‌లో రెండోసారి పంజాబ్ జట్టు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడింది. ఐపీఎల్‌లోని ఆర్టికల్ 2.22 ప్రకారం పంజాబ్ కింగ్స్ తప్పిదం చేసినట్లు ఐపీఎల్ పేర్కొన్నది.తన తొలి మ్యాచ్‌లో కూడా పంజాబ్ జట్టుకు స్లో ఓవర్ రేట్ కింద ఫైన్ పడింది. ఫస్ట్ మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్‌కు 12 లక్షల జరిమానా విధించారు. ఇప్పుడు ఆ ఫైన్‌ను రెట్టింపు చేసి 24 లక్షల జరిమానా వేశారు. ఐపీఎల్ మీడియా అడ్వైజరీ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని చెప్పింది. రెండో సారి తప్పు చేయడం వల్ల పంజాబ్ జట్టు మొత్తానికి ఫైన్ వేశారు. ఇంపాక్ట్ ప్లేయర్‌తో పాటు ఆటగాళ్లు అందరిపై ఆరు లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించనున్నారు.

## ఐపీఎల్ 2026: ఢిల్లీతో మ్యాచ్.. ముంబై ఇండియన్స్‌కి భారీ షాక్

ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ ఢిల్లీ క్యాపిటల్స్‌తో ముంబై ఇండియన్స్ తలపడుతోంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ముంబై జట్టు మొదటి బ్యాటింగ్ చేస్తోంది. మరోవైపు ముంబై ఇండియన్స్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ మ్యాచ్‌కు కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య దూరమయ్యాడు. అతడి స్థానంలో సూర్యకుమార్ యాదవ్ తాత్కాలిక సారథిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.టాస్ సమయంలో ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యకు బదులు సూర్యకుమార్ యాదవ్ మైదానంలోకి వచ్చాడు. దీంతో హార్దిక్ జట్టుకు దూరమైన విషయం తెలిసింది. హార్దిక్ పాండ్య గురించి సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. స్వల్ప అనారోగ్యం కారణంగా హార్దిక్ పాండ్య మ్యాచ్‌కు అందుబాటులో ఉండలేకపోయాడని తెలిపాడు. అదే విధంగా... తమ తుదిజట్టులో మూడు మార్పులు జరిగినట్లు వెల్లడించాడు.హార్దిక్ పాండ్య స్థానంలో దీపక్ చాహర్ వచ్చినట్లు సూర్య తెలిపాడు. ఇక ట్రెంట్ బౌల్ట్ స్థానంలో దీపక్ చహర్, అల్లా ఘజన్‌ఫర్ స్థానంలో మిచెల్ శాంట్నర్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడుతున్నట్లు సూర్య పేర్కొన్నాడు. మరోవైపు.. తమ తుదిజట్టులో ఎలాంటి మార్పులు లేవని ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ తెలిపాడు. స్టార్ ఆల్ రౌండర్ పాండ్య లేకపోవడం ముంబై జట్టుకు భారీ ఎదురు దెబ్బేనని క్రీడా నిపుణులు చెబుతున్నారు.



